జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 11 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 187 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:24 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

**భారత్‌తో సుంకాలపై చర్చిస్తామని సూచన**

వాషింగ్టన్,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు- వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. ఆయన మళ్లీ

మిగతా1 2లో..

## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

**రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము**

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి): ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం

మిగతా 2లో..

### నేపాల్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు

# కసరత్తు

- మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీకి బాధ్యతలు
- మొగ్గుచూపిన జెన్‌జెడ్ ఉద్యమకారులు
- అజ్ఞాతంలోకి మాజీ ప్రధాని ఓలి
- ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన
- రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్
- సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్



ఖాట్మండ్,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): కల్లోల నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగున్న నేపథ్యంలో తాత్కాలిక సారథిని ఎన్నుకునేందుకు అక్కడి యువత ముమ్మర చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలో మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపు జెన్‌జెడ్ ఉద్యమకారులు మొగ్గుచూపినట్లు- తెలుస్తోంది. తాత్కాలిక సారథిగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆమె కూడా సిద్ధంగా ఉన్నట్లు- సమాచారం. అవినీతికి వ్యతిరేకంగా నేపాల్‌లో కొనసాగుతున్న ఉద్యమం హింసాత్మక ఘటనలకు దారితీయడంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో కొత్త సారథిని ఎన్నుకునేందుకు జనరేషన్-జెడ్ ఉద్యమకారులు ప్రయత్నాలు చేస్తున్నారు. దాదాపు 5వేల మంది బుధవారం వర్చువల్‌గా సమావేశమై మంతనాలు

మిగతా 12లో..



## పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి

- అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం
- గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య

న్యూఢిల్లీ,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెట్టే అంశాన్ని విచారిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలను ప్రస్తావించింది. బుధవారం సుప్రీంకోర్టులో ఏప్రిల్ 12న ఇచ్చిన ఉత్తర్వులపై విచారణ జరిగింది. రాష్ట్రాలు రూపొందించి బిల్లును క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను ఇచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు భారత రాజ్యాంగాన్ని

మిగతా 12లో..

## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

**అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం**



న్యూఢిల్లీ,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియపై ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఓ సమావేశంలో ఇందుకు సంబంధించిన సన్నాహాలను చర్చించారు. అన్ని రాష్ట్రాలు ,కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారు(సిఈఓ)లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రతిపాదనకు వారి ఆమోదం లభించింది. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఇలాంటి ఓటర్ల జాబితా సవరణ నిర్వహించింది.ఇదే పక్రియను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు విస్తరించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది.బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు

మిగతా 2లో..

### రక్షణశాఖ భూములు

# బదిలీ చేయండి

- హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్‌పెట్టాలి
- అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- మెహదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- అనుమతులివ్వాలని రాజ్‌నాథ్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- చాకలి ఐలమ్మకు సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి



న్యూఢిల్లీ,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-

మిగతా 12లో..

## ఉపరితల ఆవర్తనం ప్రభావం

**తెలంగాణలో పలు చోట్ల వర్షాలకు ఛాన్స్**

**హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం**



హైదరాబాద్,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ నెల 14 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం, శుక్రవారం ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో.. వచ్చే నాలుగు రోజుల పాటు- హైదరాబాద్‌లో వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఇవాళ ఆదిలాబాద్, కుమురంభీం, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, జిల్లాల్లో పలు చోట్ల.. గురువారం

మిగతా 12లో..

### చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి

# మరువలేం

**నివాళి అర్పించిన బీఆర్ఎస్ నేత కేటీఆర్**

**జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర**

**సమీక్షా సమావేశంలో కేటీఆర్ వెల్లడి**



హైదరాబాద్, సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు- చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెను కేటీ-ఆర్ స్మరించుకున్నారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందని కేటీ-ఆర్ తెలిపారు. బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు తెలిపారు. అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని

మిగతా 2లో..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ

**ఉద్యోగసంఘాలకు తిరిగి ప్రభుత్వ గుర్తింపు**

హైదరాబాద్, సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో సుదీర్ఘకాలం తర్వాత తెలంగాణ రాష్ట్ర ఉద్యోగసంఘాలు తిరిగి ప్రభుత్వ గుర్తింపునకు నోచుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఉద్యోగసంఘాలకు గుర్తింపు ఇవ్వాలన్న ఉద్యోగ సంఘాల విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ప్రధాన

మిగతా 12లో..

## పత్తి చేలో పిడుగుపాటుకు ముగ్గురు మృతి

అలంపూర్,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): జోగులంబ గద్వాల్ జిల్లాలో అయిజ మండలం భూంపురంలో విషాదం చోటు- చేసుకుంది. బుధవారం పత్తి పొలంలో పనులు చేసుకుంటున్న వారిపై పిడుగు పడింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే స్పందించి.. వారిని గద్వాల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతులు సాభాగ్య (40), పార్వతి (22), సర్వేష్ (20)గా గుర్తించారు.

# దాడికి గురవుతున్న ప్రజాస్వామ్యం

- నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో ఈసీ విఫలం
- బీహార్ తరహా వైఫల్యం ఇతరరాష్ట్రాల్లోనూ సాధ్యం
- సిపిఐ సమావేశాల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా



తిరువనంతపురం, సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి): దేశంలో ప్రజాస్వామ్యం నిరంతరం దాడికి గురవుతోందని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల సంఘం విఫలమైందని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా మండిపడ్డారు. బుధవారం కేరళలోని అలప్పుజలో జరిగిన సిపిఐ రాష్ట్ర కమిటీ-సమావేశాల్లో ప్రతినిధుల సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో ఎస్ఐఆర్‌ను విమర్శిస్తూ.. ప్రజల ఓటు హక్కును లాక్కుంటున్నారని మండిపడ్డారు. బీహార్‌లోని అర్హులైన ఓటర్లందరికీ

మిగతా 12లో..

### బీజేపీని నాశనం చేసే

# కుట్రలు

**రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు**

**పార్టీ పెద్దల ఆశీర్వాదం ఎప్పుడూ తనకే**

**ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్**

హైదరాబాద్,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): బీజేపీని సర్వనాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీలో నా మనిషి, నీ మనిషి అనే రాజకీయం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కొత్త కమిటీలో 12 మంది ఒకే పార్లమెంటు సెగ్మెంట్ వాళ్లు ఉన్నారని చెప్పారు రాజాసింగ్. రాష్ట్ర కమిటీని కిషన్ రెడ్డి వేశారా? లేక రామచందర్ రావు వేశారా అని ప్రశ్నించారు. రామచందర్ రావు మంచి వ్యక్తే కానీ..రబ్బర్ స్టాంప్ అని అన్నారు. ఈ ప్లానింగ్ అంతా

మిగతా 2లో..



# సంపాదకీయం

## లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా ?

రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి...ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమజీవిత కాలంలొ విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలుచూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా...లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షాలు ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచఉకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాల తో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవిం చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు.

## బీజేపీని నాశనం చేసే కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

కిషన్ రెడ్డిదేనని విమర్శించారు. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని అన్నారు. కిషన్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ- చేయాలి. నేనూ చేస్తా..ఎవరు గెలుస్తారో చూసుకుందాం అని సవాల్ విసిరారు. రాజాసింగ్ ఎప్పుడైనా ఏక్ నిరంజన్ అని..తన వెనుక ఎవరూ లేరన్నారు .రాజీనామా చేయనని ఏం చేసుకుంటారో చేసుకోండని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చే పార్టీని పండబెట్టారని వ్యాఖ్యానించారు. ఇపుడు ఏ కార్యకర్త పనిచేయడానికి ఇష్టపడటం లేదన్నారు. తనపై పోస్టులు పెట్టిన వ్యక్తి ఎక్కడుంటాడో చూసుకోవాలని హితవు పలికారు. తన గురించి విమర్శించే వాళ్లు వాళ్ల గురించి ఆలోచించుకోవాలని సూచించారు రాజాసింగ్. తన మీద విమర్శలు చేసే అర్హత ప్రధాన కార్యదర్శి అశోక్ కు లేదన్నారు. గతంలో ఏబీవీపీ కార్యకర్తలపై కేసులు పెట్టిచ్చిన చరిత్ర అశోక్ దని చెప్పారు.నెలకు డబ్బులిచ్చి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.



బీజేపీ కార్యకర్తల గొంతుకగా తాను మాట్లాడుతున్నానని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్దాం. భాజపా నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు. ఇప్పుడున్న కమిటీతో రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రాదు. ఈ కమిటీతో అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా. పార్టీని నాశనం చేస్తున్నదెవరో మరోసారి చెబుతా.దిల్లీ పెద్దలు నాకు తరచూ ఫోన్ చేసి మాట్లాడతారు. నాకు ఎప్పటి నుంచో కేంద్రంలోని పెద్దల ఆశీర్వాదం ఉంది. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతా. నేను ఎప్పటికీ భాజపా నేతనే. సెక్యులర్ వాదిని కాదు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల్లో చేరను. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఫోన్ చేసి తిట్టారు. నేను చేసే కామెంట్స్ పార్టీపై కాదు.. కొందరు నేతలపై మాత్రమే. కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా అని రాజా సింగ్ తెలిపారు.

## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

మొదటిపేజీ తరువాయి..

ముగిసే లోగానే స్పెషల్ ఇం-టె-న్సివ్ రివిజన్ పై ప్రకటన రావచ్చునని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం కాన్ఫరెన్స్ - కమ్-వర్క్ షాప్ మాదిరి సాగింది. ఈ సందర్భంగా ఎప్పటిలోగా ఈ ప్రక్రియ చేపట్టే అవకాశం ఉందని సిఈఓల అభిప్రాయాలను తెలుసుకున్నారు. చాలా మంది అక్టోబర్ నుంచి సర్ చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ నెలలో అందుకు అవసరమైన సన్నాహాలు పూర్తి చేస్తామని కూడా కమిషన్ కు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా స్పెషల్ ఇం-టె-న్సివ్ రివిజన్ కోసంచేయాల్సిన సన్నాహాలపై దృష్టి పెట్టారు. సవరణ సమయంలో ఓటర్లను ధృవీకరించేందుకు అవసరమైన పత్రాల జాబితా సిద్ధం చేయాలని కూడా ఎన్నికల కమిషన్ రాష్ట్రాల సిఈఓలను ఆదేశించింది.స్థానికంగా సులభంగా అందుబాటు-లో ఉండే సర్టిఫికెట్లపై ఆధారపడి ఈ ప్రక్రియ సాగుతుంది. ఇవి ఒక్కో ప్రాంతంలో ఒక్కో మాదిరిగా ఉండవచ్చు.అర్హత ఉన్న ప్రతి ఓటర్ పేరును ఓటర్ల జాబితాలో చేర్చడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం అని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. అలాగే, మరణించిన వారి పేర్లు తొలగించి, నకిలీ ఎంట్రీ-లను తొలగిండంతోపాటు-, పౌరులు కానివారి పేర్లనూ డిలీట్ చేయాలని,శాశ్వతంగా నివాసం మారిన వారి పేర్లనూ తొలగించాల్సి ఉంటు-ందని ఎన్నికల కమిషన్ స్పష్టంచేసింది.



## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

మొదటిపేజీ తరువాయి..

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు-కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇల్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టు-గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు- ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు- వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

## నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ

### తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు

హైదరాబాద్,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): నేపాల్‌లో అల్లర్లు, రాజకీయ అస్థిరత నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం అక్కడి పౌరులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు, వారి కుటుంబ సభ్యులకు సహాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతానికి, ఏ తెలంగాణ పౌరుడికి గానీ గాయాలు లేదా అదృశ్యమైనట్లు ఎలాంటి నివేదికలు అందలేదు.అయినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ, అలాగే కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ, అక్కడ ఉన్న తమ పౌరుల భద్రతను, అలాగే వారిని సురక్షితంగా వెనక్కి రప్పించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.సహాయం కోసం తెలంగాణ పౌరులు ఈ క్రింది అధికారులను సంప్రదించవచ్చునిసూచించింది. ప్రైవేట్ సెక్రటరీ, రెసిడెంట్ కమిషనర్ లైజన్ హెడ్ వందన. ఫోన్: 91 9871999044. లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ ఫోన్: 91 9643723157.పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సిహెచ్. చక్రవర్తి.. ఫోన్: 91 9949351270. పౌరులందరూ అధికారిక ప్రకటనలను మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని సమాచారాన్ని నమ్మవద్దని, ఇతరులకు పంపవద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తన ప్రజల భద్రత, సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సందర్భంగా పేర్కొంది.

## ఇచ్చిన హామీ మేరకు పేలకు ఇళ్లు

### మంత్రి వివేక స్పష్టీకరణ

సిరిసిల్ల,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వామి. సిరిసిల్లలో సకలజనుల సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ హయాంలోనే కాళేశ్వర కట్టారు..వాళ్ల హయాంలోనే కూలిందన్నారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పచ్చి అబద్ధాలు చెబుతోందని విమర్శించారు. ఇరిగేషన్ పై కేటీఆర్ కు కనీస అవగాహన లేదన్నారు. కాంగ్రెస్ కట్టిన ఎల్లంపల్లి నుంచే గోదావరి నీళ్లు హైదరాబాద్ కు తరలిస్తామని చెప్పారు. కేసీఆర్ ఫ్యామిలీపై కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలని వివేక్ డిమాండ్ చేశారు. అమరుల త్యాగాలతోనే తెలంగాణ వచ్చిందన్నారు మంత్రి వివేక్. యువకుల బలిదానాలు చూసి చలించిపోయిన సోనియా తెలంగాణ ఇచ్చిందన్నారు.

ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు లక్ష ఇచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో సిరిసిల్లలో ఇసుక మాఫియా రాజ్యమేలిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్కిల్ డెవ్ లప్ మెంట్ తో యువతతలో నైపుణ్యం కల్పిస్తున్నామని చెప్పారు.పేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని.. కల్వకుంట్ల కుటుంబం ఖజానా ఖాళీ చేసినా..సీఎం రేవంత్ రెడ్డి స్కీమ్స్ కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం 2లక్షల ఉద్యోగాల భర్తీ కొనసాగుతుందన్నారు.సిరిసిల్లలో జౌళి శాఖ కార్మికులను న్యాయం చేయాలని కోరుతున్నారు... తప్పకుండా వారికి అండగా ఉంటామని తెలిపారు. ఆనాడు తెలంగాణ రాష్టం కోసం పార్లమెంట్ లో కాక స్ఫూర్తితోనే కొట్లాడామని తెలిపారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

### అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.

ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు-, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి ,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గోన్నారు.



## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం


మొదటిపేజీ తరువాయి..

ఖరారు అయిందని తెలుస్తోంది. ఈనెల 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు- చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు- తెలుస్తోంది.

## మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

మొదటిపేజీ తరువాయి..

భారత్‌కు చేరువ కావాలని తపిస్తున్నారు. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు- వెల్లడించారు. రష్యా నుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీ-వల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీ-లు నిర్వహించారు. ఈ భేటీ- అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకున్నట్లు- ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు. ఆదాయం పెంచుకోవడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇతర దేశాలపై కొరడా ఝులిపిస్తే.. ఆ దెబ్బ అమెరికా కంపెనీలకే తగులుతోంది. దీంతో అక్కడి వ్యాపార కంపెనీలు లబోదిబోమంటున్నాయి. ఇది అమెరికాకు మేలు చేసేదెల ఉన్నా, ముందుగా తమ ఉనికికే ప్రమాదంగా మారిందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అగ్రరాజ్యానికి చెందిన మెజారిటీ- కంపెనీలు చైనా నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుండటమే అందుకు కారణం. చైనా నుంచి అత్యధిక సుంకాలు వసూలు చేయాలని వాషింగ్టన్ భావించగా.. బీజింగ్ కూడా తాము తక్కువ తినలేదని



ప్రతీకార సుంకాలు విధించింది. దీంతో అమెరికా కంపెనీలే ఎక్కువగా నష్టపోనున్నాయని షాంఘైలోని అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ సర్వేలో మొత్తం 254 కంపెనీల్లో మూడోవంతు పాల్గొన్నాయి. చైనాలో కొత్త సుంకాల వల్ల తాము అంచనా వేసిన ఆదాయం తగ్గుతుందని అవి పేర్కొన్నాయి. అయితే, బ్యాంకింగ్, కొన్నిరకాల ఇతర పరిశ్రమలు అమెరికా(÷ూఅ)కు ఎటు-వంటి ఎగుమతులు, దిగుమతులు చేయడం లేదు. ఇలాంటి కంపెనీలు దాదాపు మూడింట ఒక వంతు ఉన్నాయని తెలిసింది. వీటిపై మాత్రమే టారిఫ్‌ల భారం ఉండదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా దిగుమతులపై తొలుత అదనంగా 30 శాతం సుంకాలు విధించారు. తర్వాత వాటిని 145 శాతానికి పెంచారు. దీనిపై డ్రాగన్ కూడా దీటుగా స్పందించడంతో పరస్పర సుంకాలపై వెనక్కి తగ్గాలని ఇరు దేశాధినేతలు మేలో నిర్ణయించుకున్నారు. దీంతో చైనా 10 శాతం సుంకాలతో సరిపెట్టింది. నూతన టారిఫ్‌ల ప్రభావం చైనా నుంచి అమెరికాకు ఎగుమతులు చేసే కంపెనీలు, అగ్రరాజ్యం నుంచి కొన్ని రకాల ముడిసరకు దిగుమతి చేసుకొనే కంపెనీలపై పడింది. వీటిలో ముఖ్యంగా రసాయన కంపెనీలు ఉన్నాయని షాంఘై ఛాంబర్ లీడర్స్ తెలిపారు. సుంకాలు మా కార్యకలాపాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని ఆ బృంద అధ్యక్షుడు పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికా, చైనాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. సుంకాలు, ఇతర అంశాలపై ఏవిధంగా ముందుకెళ్తున్నారనే విషయంపై స్పష్టత రావడం లేదు. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన కంపెనీలకు ఈ అనిశ్చితి ఒక సవాలుగా మారిందని జెంగ్ వ్యాఖ్యానించారు. ఎమర్జెన్సీ చట్టాల ఆధారంగా సుంకాలు విధిస్తున్నారని, అవి చెల్లుబాటు కావని ఇప్పటికే పలు కోర్టులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా తీర్పునిచ్చాయి. ఈ తీర్పులపై ట్రంప్ యంత్రాంగం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** జిల్లా పర్యట నిమిత్తం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ జూపల్లి కృష్ణారావు బాసరజ్ఞాన సరస్వతి అమ్మవారిని బుధవారం ఉదయం దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనాన్ని పండితులు ఆశీర్వాదనంతో దీవించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండ విట్టల్ మాజీ మంత్రులు సముద్రాల వేణుగోపాల చారి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాజీ ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ నాయక్ జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పట్టు పరిశ్రమ శాఖ ఉద్యోగి మృతి పట్ల పలువురి పరమార్శ



**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన పట్టు పరిశ్రమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి అలిశెట్టి లచ్చన్న ఇటీవల మృతి చెందాడు విషయం తెలుసుకున్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యనారాయణ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ ఎంపిటిసి రాజు, శేషాద్రి చరణ్ తదితరులు మృతిని కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు ఆర్టికల్ శాఖలో మంచి కల్చర్‌తో పనిచేసిన లచ్చన్న గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని అన్నారు ఈ మేరకు మృతిని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## మండలంలోని పలు పాఠశాలల్లో సత్యసాయి సేవా సంస్థ వ్యాసరచన పోటీలు

- సేవా మార్గమే మనిషిని పరిపూర్ణంగా మారుస్తుంది
- చింతపండు సత్తయ్య



**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు బుధవారం నిర్వహించారు. అన్ని ప్రాణులలో కెల్ల మానవుని జన్మ ఉత్తమమైనదని సాటి ప్రాణి పట్ల కరుణ, దయార్ద్రహృదయం కలిగి ఉండాలని సత్యసాయి సేవా సంస్థల కార్యవర్గ సభ్యులు చింతపండు సత్తయ్య అన్నారు మానవుని పరిపూర్ణ జీవనం లో కృతజ్ఞత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ప్రాణి తాను బతుకాలంటే ప్రకృతి లోని మరో జీవి పై తప్పనిసరిగా ఆధారపడితేనే మనుగడ సాగిస్తుందని తెలిపారు. ఈ విధమైన పరస్పర సహకారం కోసం కృతజ్ఞతను కలిగిఉండాలని అన్నారు. అనంతరం ఖానాపూర్, సుర్జాపూర్,ఖానాపూర్ బాలికలు, ఖానాపూర్ ఆశ్రమ బాలికలు,మస్కాపూర్ కెజిబివి,సత్తెనపల్లి,బీర్నంది ఉన్నత పాఠశాలల్లో ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏంఇఓ సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, మునీందర్, జివిల్వి ప్రసాద్,కుర్ర శేఖర్,వెన్నం అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఖానాపూర్ ఫోటో వీడియో గ్రాఫర్ల ఎక్స్‌పిఓ పోస్టర్ ఆవిష్కరణ



**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా లోని ఖానాపూర్ మండల కేంద్రము లో ఖానాపూర్ ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్య లలితా కలిసి తెలంగాణ రాష్ట్ర సంఘం ఆధ్వర్యం లో ఫోటో టెక్ ఎడిట్ పాయింట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎక్స్ పి వో పోస్టర్ ఆవిష్కరణ బుధవారం చేశారు కార్యక్రమములో ఖానాపూర్ మండల అధ్యక్షుడు గుగ్గిల్ల ఎల్లయ్య కోశాధికారి జంజిరాల రాజేష్ కుటుంబ భరోసా ఇంఛార్జి ఏలిగేటి మల్లేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి నిర్మల్ జిల్లా ప్రధాకార్యదర్శి ఇసారపు నవీన్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సయ్య బుసారపు శేఖర్ మణికంఠ కళ్ళెం విమల్ గాండ్ల రాజశేఖర్ పులి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా బాదనకుర్తి ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

- ఎంపీడీవో రత్నాకర్ రావు



**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తి గ్రామంలో మంజూరైన 32 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నెలాఖరులోగా పూర్తి చేయాలని ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు బుధవారం అన్నారు ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మేస్త్రీలను ఇందిరమ్మ కమిటీ సభ్యులను నిర్మాణాలపై చురుగ్గా వివరించాలని ఆదేశించారు రెండవసారి సమావేశం జరిపిస్తున్నామని ఎంత తొందరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేస్తే బిల్లులు తమ అకౌంట్లో చెల్లించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు తమ స్వశక్తితో ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి శిక్షణను ఓ అవకాశంగా ఉపయోగించుకోవాలి





**ఎస్టిపిపి డిజిఎం (పర్సనల్) డి.కిరణ్ బాబు**

**మంచిర్యాల 10, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మహిళలు తమ స్వశక్తితో ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి శిక్షణను ఓ అవకాశంగా ఉపయోగించుకోగలరని ఎస్టిపిపి డిజిఎం (పర్సనల్) డి కిరణ్ బాబు కోరారు. సింగరేణి సేవా సమితి, ఎస్టిపిపి ద్వారా టైలరింగ్ , ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుకు 2024-2025 సంవత్సరానికి శిక్షణ పొందిన మహిళలకు కోర్సుకు సంబంధించిన పరీక్షను బుధవారం సింగరేణి సేవా భవన్, ఎస్టిపిపిలో నిర్వహించారు. ఈ పరీక్షలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ పొందిన 30 మంది మహిళలు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమములో డిజిఎం (పర్సనల్) మాట్లాడుతూ, సింగరేణి సేవా సమితి ద్వారా దాదాపు వేల సంఖ్యలో మహిళలు శిక్షణ పొంది ఆర్థిక స్వావలంబన సాధించి తమ కుటుంబాలకు సహాయ పడ్డారని, వారిని ఆదర్శంగా తీసుకొని ఎస్టిపిపి ప్రభావిత పరిసర గ్రామాల మహిళలు కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పై పరీక్షలు నిర్వహించడానికి ఖాది గ్రామోద్యోగ్ మహా విద్యాలయ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి సింగరేణి సేవా సమితి (ఎస్ఎస్ఎస్) కో-ఆర్డినేటర్ డి శివ కుమార్ హాజరై ప్రశ్నా పత్రాలు ఇచ్చి పరీక్షలను నిర్వహించారు. కో-ఆర్డినేటర్ డి శివ కుమార్ మాట్లాడుతూ, నేటి మార్కెట్‌లో ఆదరణ ఉన్న కోర్సులను ఉత్సాహవంతమైన ఎస్టిపిపి ప్రభావిత పరిసర గ్రామాల మహిళలకు శిక్షణ ఇవ్వగలమన్నారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన మహిళలకు అనంతరం ఖాదీ గ్రామోద్యోగ్ సంస్థ ద్వారా శిక్షణ పొందిన ధృవీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని, వారికి తగిన మార్కెటింగ్ సలహాలు ఇవ్వగలమని తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ , సిఎచ్. అరుణ, సీనియర్ అసిస్టెంట్, ఇతర ఎస్-ఎస్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, ట్రైనింగ్ సెంటర్లలో ఆత్మహత్యలపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు

- మంచిర్యాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ అవగాహన కార్యక్రమం - ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత





**మంచిర్యాల 10, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** నేటి నుంచి మంచిర్యాల జిల్లాలో అన్ని పాఠశాలలు, కళాశాలలు, ట్రైనింగ్ సెంటర్లలో ఆత్మహత్యల నివారణలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత తెలిపారు. మంచిర్యాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ పాఠశాలలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ, ముఖ్యంగా జిల్లాలోని యువతకు ఈ కార్యక్రమాల పైన అవగాహన చేయిస్తున్నమని, ఎవరైనా గాని మాట్లాడండి, సమస్య వచ్చినప్పుడు చర్చించండి, దీని ద్వారా మన మానసిక సమస్యలు దూరం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పల ప్రసాద్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ సునీల్ మానసిక వైద్య నిపుణులు, లింగారెడ్డి పద్మ డిపిహెచ్, నాందేవ్ పాఠశాల హెడ్ మాస్టర్ మౌనిక, విద్యార్థులు, ఉపాధ్యాయులు, బుక్క వెంకటేశ్వర్లు జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు పిల్లలతో ముచ్చటించి అవగాహన కలిగించారు . చిన్న చిన్న సమస్యలకు పరిష్కారం చూసుకోవాలి మన ఆలోచనలను, మన సమస్యలను, ఇతరులతో మాట్లాడినప్పుడు చర్చించినప్పుడు ఇలాంటి సమస్యలు రావన్నారు . వ్యక్తిగతంగా సమస్యలను ఆలోచించిస్తే మన లోపల బాధ, కొంగుబాటు ఏడుపు, సరిగా చదవకపోవడం ఇతరులతో మాట్లాడకపోవడం, మొదలైనవి జరుగుతుందన్నారు. కావున అందరు కుటుంబ సభ్యులతో కలిసి చర్చించాలని, మాట్లాడుకోవాలని, ఆత్మహత్యల కోసం ప్రయత్నం చేయడం సూసైడ్ చేయడం వాటి గురించి ఆలోచించడం కూడా తప్పే అవి, ఆత్మహత్యలకు దారితీస్తదన్నారు. నీటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ధైర్యంగా ఉండండి, చర్చించండి, పాజిటివ్ ఆలోచనలు చేయండి, మోటివేషన్ చేయాలని, తర్వాత కష్టపడటం పట్టుదల పెంచుకోవడం ఒక లక్ష్యం నిర్మించుకోవడం చేయాలన్నారు. వీటివల్ల ఎవరైనా ఈ ఆత్మహత్యలకు దూరంగా ఉండవచ్చని, కావున పిల్లలు గానీ, తల్లిదండ్రులు గాని, పిల్లలపైన దృష్టి పెట్టాలని, ఈ కార్యక్రమాలను జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు..

## బిసి రిజర్వేషన్ కోసం రాజ్యాంగ సవరణ చేయలి



**మంచిర్యాలలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష**

**మంచిర్యాల 10, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్క్ దగ్గర బీసీ రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం నిరసన దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షను గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు నేన్నెలా నరసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని, గత 40 సంవత్సరాల నుండి ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో ఉద్యమాలకు తలొగ్గిన అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానాలు చేశాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో 1996, 2008, 2010,బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేశాయని, 2014 తర్వాత రెండు రాష్ట్రాలు విడిపోయిన కూడా అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ రెండు రాష్ట్రాలు వీటిపై తీర్మానాలు చేశాయన్నారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు చట్టసభలలో 14 శాతం ప్రాతిరిధ్యం లేదు అలాగే ఉద్యోగంలో కేంద్రంలో 15 శాతం మాత్రమే రాష్ట్రంలో స్థానిక సంస్థలలో 22 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 9 శాతం మాత్రమే అన్నారు .రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు ఉంటే రాష్ట్ర రాజకీయాల్లో బీసీలకు 11 శాతం మాత్రమే రాజ్యాంగంలో ఎక్కడ 50 శాతం రిజర్వేషన్లు దాటద్దని అనలేదని, సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపిస్తూ కేంద్ర ప్రభుత్వము ఈడబ్లుఎస్ పేరుతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103 సవరించి 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అడుగుతుంటే కుంటి షాకులు చెబుతున్న ప్రభుత్వాలు ప్రభుత్వ వైఖరిని బిసి సమాజం ముందు ఎండ కడతామన్నారు. ఇప్పటికైనా బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటా కోసం రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు పంచాయితీ నుండి పార్లమెంట్ వరకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య, శాఖ పూరి భీమ్సేన్, చలిమెల అంజన్న, లంక సతీష్, కీర్తి రవి, కామ రాజకుమార్, గక్కల సంతోష్, రాచమల్ల రాజేశ్వరి, చంద్రగిరి చంద్రమౌళి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు

## విధులు విస్మరించి అధికార పార్టీ నాయకులతో విందు వినోదాలు

- సదర్మార్ట్‌లో జిల్లా అధికారి జల్సా

**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ఓ కీలకమైన శాఖకు జిల్లా వ్యవరి స్తున్న ఆయన మంగళవారం విధులను విస్మరించి ఖానాపూర్ మండలంలోని పలువురు అధికార పార్టీ చెందిన నాయకులతో కలిసి విందు వినోదాలలో సదర్మాట్ ఆనకట్ట వద్ద జల్సా చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది నిర్మల్ జిల్లాలోని నిర్మల్ బైంసా ఖానాపూర్ పట్టణాల్లో చిన్న మధ్య తరగతి కుటుంబాలకు పావలా వడ్డీ కింద రుణాలు మంజూరి ఇప్పించే జిల్లా స్థాయి అధికారి గత కొద్దిరోజులుగా ఖానాపూర్ కు చెందిన కొంతమంది అధికార పార్టీ నాయకులతో చట్టపట్టలేసుకొని తిరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి సదరు ఈ అధికారి గత సంవత్సరం నిర్మల్ జిల్లా లో చేసిన అక్రమాలపై ఆరోపణలు ఎదుర్కొనగా నిర్మల్ కు చెందిన కొంతమంది యువకులు ఆర్ టి ఐ ద్వారా అధికారి చేసిన అక్రమాలకు సంబంధించిన ఆధారాలను సేకరించడానికి జిల్లా కేంద్రంలో ఈ అధికారి కార్యాలయంలోనే సమాచార అక్కు చట్టం ఆర్టిఐ కింద దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది అయితే సదరు దరఖాస్తు దారులకు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో ఫిర్యాదుదారులు తిరిగి హైదరాబాదులోని ఆర్టిఏ కమిషనర్ను ఆశ్రయించినట్లు తెలుస్తోంది ఈ దర్మిల అవినీతి ఆరోపణలు రావడంతో ఈ అధికారిని బదిలీ చేయడానికి జిల్లా అధికారులు చర్యలు చేపట్టగా విషయం తెలుసుకున్న సదరు అధికారి తనకు సన్నితంగా ఉన్న ఖానాపూర్ కు చెందిన కొంతమంది అధికార పార్టీ నాయకులతో జిల్లా అధికారులపై ఒత్తిడి తెచ్చి తన బదిలీ నిలుపుకున్నట్లు సమాచారం దీంతో గత మంగళవారం ఎలాంటి ప్రభుత్వ సెలవులు లేకున్నా పని దినమని తెలిసినా సదరు అధికారి విధుల్లో ఉంటూనే కొంతమంది అధికార పార్టీ నాయకుల తో కలసి సదరు ఈ అధికారి సదర్ మాట్ జలపాతం ఆయకట్టు వద్ద విందు వినోదాల్లో పాల్గొన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి సదర్ బాట్ దగ్గర వీరు చేసిన జల్సా వినోదల దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కెరలు కొడుతున్నాయిఈ తతంగానికి ఒడికట్టిన జిల్లా అధికారిపై కొంతమంది ప్రతిపక్షపార్టీ నాయకులు ఆగ్రహం వెలుబుస్తూ సదరు అధికారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిసింది ఏది ఏమైనా అవినీతి ఆరోపణలు ఎదుర్కొని భయ,భ్రాంతులు లేకుండా విధులు విస్మరించి బహిరంగ ప్రదేశాల్లో కొంతమంది అధికార పార్టీ నాయకులకు విందు ఇవ్వడంలో అంతరేమిటని ప్రజల్లో చర్చ జరుగుతుంది విందు వినోదాల్లో పాల్గొనడం శోచనీయమని ఇతర ప్రతిపక్ష వామపక్ష పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు




**జన్నారం, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద రైతులకు అందించే వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని, అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి సంగీత తెలిపారు. బ్యాటరీతో మందు కొట్టే పంపులు 205 మంజూరు కాగా జనరల్ కు 131, ఎస్సీకి 35,ఎస్టీ కి 39,పవర్ స్ప్రేయర్ లు 39 మంజూరు కాగా జనరల్ కు 23, ఎస్సీకి 6, ఎస్టీకి 7, రోటోవేటర్లు 13 మంజూరు కాగా జనరల్ కు 9 ఎస్సి కి 2 ఎస్టీకి 2, ఎరువులు మరియు విత్తనాలు వేసే యంత్రాలు రెండు మంజూరు కాగా ఎస్సీకి ఒకటి, ఎస్టీకి ఒకటి, డిస్క్ హారో, కల్టివేటర్స్, ఎంబి ప్లో, కేజీ వీల్స్, రోటో పుడ్లర్లు 12 మంజూరు కాగా జనరల్ కు 8, ఎస్సీకి 1, ఎస్టీకి 3, పవర్ టిల్లర్స్ మూడు మంజూరు కాగా జనరల్ కు ఒకటి, ఎస్సీకి ఒకటి, ఎస్టీకి ఒకటి, పవర్ వీడర్ ఒకటి మంజూరు కాగా ఎస్టీ కి 1, బ్రష్ కట్టర్లు నాలుగు మంజూరు కాగా జనరల్కు రెండు ఎస్సీకి ఒకటి ఎస్టీకి ఒకటి బండు ఫార్మర్ ఎస్టీకి ఒకటి గా కేటాయించబడినట్లు ఆమె తెలిపారు. అర్హులైన రైతులు ఈనెల 13వ తేదీలోగా రైతు వేదికలలో దరఖాస్తులు చేసుకోగలరని వ్యవసాధికారిని సంగీత తెలిపారు.

## విజృంభిస్తున్న జ్వరాలు రోగులతో కిక్కిరిసిపోతున్న ఆస్పత్రులు

**జన్నారం, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** వర్షాలతో వాతావరణంలో మార్పుల వలన జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో వైరల్ జ్వరాలు విజృంభిస్తుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. జ్వరం, దగ్గు, జలుబులతో ప్రజలు మంచాన పడుతున్నారు.ప్రతి ఇంటిలో ఒక్కరు,ఇద్దరికి పైగా జ్వరంతో మంచాన పడుతున్నారు.వారం రోజులుగా ప్రైవేట్ ఆస్పత్రిలో డాక్టర్లు ప్రతి రోజు దాదాపు 100 కు పైగా రోగులను చూస్తున్నారు.రోగులకు సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒక్కో బెడ్ పైన ఇద్దరు, ముగ్గురికి వైద్యం అందిస్తున్నారు.ప్రైవేట్ ఆస్పత్రుల కంటే ప్రభుత్వ ఆస్పత్రికి రోగులు తక్కువగా వెళ్తున్నారు. జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్ళు నొప్పులు, గొంతునొప్పి లక్షణాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు జనం వస్తున్నారు. ఈ వారం పది రోజుల్లోనే కేసులు భారీగా పెరిగాయి. చిన్న,పెద్దా తేడా లేకుండా అందరూ విష జ్వరాల బారిన పడుతున్నారు. వాతావరణంలో మార్పుల వలనే జ్వరాలు విజృంభిస్తున్నాయని కావున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## మన రోడ్ అంటే గిట్ల ఉంటది..



**బేజ్జూర్ సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):** మండలంలోని గిరజన పల్లేలు సోమిని. సుస్మీర్ గ్రామలకు రోడ్డు లేక నాన అవస్థలు పడుతున్నారు. అసలే అసలే మారుమూల ప్రాంతం అందని అభివృద్ధి మరి రోడ్డు లేక ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బంది గురవుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే నరకయాదన. అనారోగ్యం వస్తే మెరుగైన వైద్యం కోసం. అత్యవసర పరిస్థితులలో వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రవాణా సౌకర్యం మెరుగు ఉంటేనే పల్లెల అభివృద్ధి సాధ్యం. వర్షం వచ్చిందంటే కల్వర్టులు నిండిపోయి రాకపోకలకు అంతరాయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను తీర్చాలని కోరుచున్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిదాయకం





**సారంగాపూర్, సెప్టెంబర్10 (ప్రజాజ్యోతి) :** చాకలి (చిట్యాల) ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు మునిమాన్కాల లక్ష్మణ్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవితమే ఒక పోరాటగాథ అని అన్నారు. భూస్వాముల దమనకాండకు వ్యతిరేకంగా, పేదల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం, ధైర్యం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ప్రతి ఒక్కరూ ఐలమ్మ అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాయిచంద్, కాషాన్న, మునిమాన్కల రమేష్, సుమన్, పోశెట్టి, భోజన్న, సాయన్న, శేఖర్, సురేష్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఎమ్మెల్యే, ఎంపీ నివాళి



**నిర్మల్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి :** చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, గోడం. నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ కు నివాళులర్పించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్.చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఐలమ్మ గారి ఆశయాలతో ముందుకు సాగాలని, వారి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ

– నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి




**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా



అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ పుర ఛైర్మన్ పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు గంధం పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, సూర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, వజ్రాల రమేష్, సాయిలీల, కవిత, ఆటో యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంలు గోదాం

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములోని ఈవీఎం లను త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెల్సుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాం తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే బుధవారం నాడు ఈవీఎం గోదాంలోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీ చేసినట్లు చెప్పారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, సీ సెక్షన్ సిబ్బంది రాజేష్, నాగేంద్ర, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుంచి శంకర్, కాంగ్రెస్ నుంచి త్రినాథ్, సిపిఎం నుంచి పరమేశ్వర్ చారి, బీజేపీ నుంచి కుమారస్వామి, బీ ఆర్ ఎస్ నుంచి జమీల్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## తల్లి, తండ్రి కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం



**మల్దకల్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో ఇటీవల రిజర్వాయర్ లో చేపలు పట్టడానికి వెళ్లి రిజర్వాయర్ లో మునిగి మరణించిన దుబ్బంబాయి రాముడు, సంధ్య పిల్లలకు బుధవారం గద్వాల"మానవసేవయే మాధవసేవ"అనే నినాదంతో బి ఆర్ కె టీవీ విలేఖరి రామాంజనేయులు ఆధ్వర్యంలో చిన్నారులకు దాతల ద్వారా సేకరించిన 28,000 నగదు,నిత్యావసర సామాగ్రి బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కార్యక్రమం ద్వారా రామాంజనేయులు అనేకమంది అభాగ్యులకు అండగా నిలుస్తూ వారిని ఆదుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు.అలాగే డీలర్ పద్మా రెడ్డి,రైస్ మిల్ శ్రీనివాసులు ఒక్కో బియ్యం ప్యాకెట్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, పద్మా రెడ్డి, మీనిగ ఆంజనేయులు, పాముల నాగరాజు, గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జీవితం అందరికి స్ఫూర్తిదాయకం

– కలెక్టరేట్ ఏఓ భాను ప్రకాష్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె జీవితం అందరికి స్ఫూర్తి దాయకమని కలెక్టరేట్ ఏఓ భాను ప్రకాష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని వెనకబడిన కులాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి అధికారులు, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. ఏఓ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె జీవితం అందరికి స్ఫూర్తి దాయకమన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ అన్ని వర్గాల హక్కుల సాధన కోసం పోరాటం చేసిన ధీరవనిత అని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీకగా ఐలమ్మ అందరికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. చాకలి ఐలమ్మ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ జీవితంపై రాజా రామ్ ప్రకాష్ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో డివైస్ ఓ సుధీర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్దీన్ ఖాన్, రజక సంఘం జిల్లా నాయకులు బండలయ్య, ఇతరులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటేష్, రాజు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప సంఘ సేవకురాలు

జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ





**గద్వాల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):** వీరనారి చాకలి ఐలమ్మ భూమి,భుక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటంలో చూపిన పోరాటపటిమ స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు..బుధవారం కలెక్టరేట్‌లో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాటపటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి,ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి,వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు.భూమి కొరకు,భుక్తి కొరకు,వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి,తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని,మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.ఓ భూపాల్ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్,వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న అధికారులు



**దేవరకద్ర సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామంలో రైతు వేదిక భవనం వద్ద బుధవారము వివిధ గ్రామాలకు చెందిన రైతులకు అధికారులు యూరియా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి రైతుకు యూరియా అదే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. రైతు వేదిక వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్, సొసైటీ సీఈఓ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఆది కర్మ యోగి 3 రోజుల శిక్షణ కార్యక్రమం



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఆది కర్మ యోగి 3 రోజుల శిక్షణ కార్యక్రమం మయూరి పార్క్, మహబూబ్ నగర్ నందు బుధ వారం ప్రారంబించారు. ఈ శిక్షణ లో గిరిజన గ్రామాల్లో కమ్యూనిటీ భాగస్వామ్యంతో సాధికారత కల్పించే లక్ష్యంతో ఆది కర్మ యోగి సిద్ధాంతం అమలు చేయడం. గిరిజన ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, జీవనోపాధిలో అంతరాలను తగ్గించేందుకు ఆది కర్మ యోగి కార్యక్రమం ద్వారా చర్యలు చేపట్టనున్నారు. గిరిజన భాషలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో అభివృద్ధిని ప్రోత్సహించి, ఈ కార్యక్రమాల అమలు ద్వారా గ్రామస్థాయిలో మంచి ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. జనార్దన్, ప్రదీప్ కుమార్ సింగ్, జిల్లా ప్రభారి మరియు జిల్లా మాస్టర్ ట్రైనర్ లు 10 మండలముల బ్లాక్ మాస్టర్ ట్రైనర్ లు పాల్గొన్నారు.

### ప్రజా ఉద్యమాలకు

## స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ పోరాటం

– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ

**గద్వాల సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):** భూమికోసం,భుక్తికోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ అన్నారు.బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. నివాళు లు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,జమ్మిచేడు ఆనంద్, పులిపాటి వెంకటేష్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, మాల శ్రీనివాసులు, జమ్మిచేడు సురేష్, ఏకే.వెంకటన్న, సుల్తాన్ పురం మాజీ సర్పంచ్ రాజు, మ్యడం రామకృష్ణ, రాము యాదవ్, ఓబులోనిపల్లి పరుశరాముడు, గోవింద్, తిమ్మరెడ్డి తదితరులు ఉ న్నారు.




### జెట్టి నరసింహారెడ్డిని

## సన్మానించిన మండల పార్టీ అధ్యక్షులు



**దేవరకద్ర సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** ఇటీవలే అక్రమ అరెస్టు గురై 20 రోజులు జైలు జీవితం అనుభవించి వచ్చిన దేవరకద్ర బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జట్టి నరసింహారెడ్డి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కౌకుంట్ల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కేబీఆర్ గౌడ్, పరామర్శించారు. తదుపరి ఆయనకు శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కిష్టన్న, షేక్ అబ్దుల్ జాంగిర్, మండల ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, కొత్తపల్లి ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

### ఆధార్ కిట్టును ప్రారంభించిన

## మండల విద్యాశాఖ అధికారి జీ సురేష్




**మల్దకల్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆధార్ కిట్టును మండల విద్యాశాఖ అధికారి సురేష్ ప్రారంభించారు.పాఠశాలలో ఉండే విద్యార్థుల మాండేటరీ బయోమెట్రిక్ అప్డేషన్ మరియు ఆధార్ లేని విద్యార్థులకు కొత్త ఆధార్ కార్డు కోసం ఎస్ ఎన్ ఆర్ ఏజెన్సీ వాళ్ళు ఈ ఆధార్ కిట్టు ద్వారా పిల్లలకు అప్డేషన్ మరియు న్యూ ఎన్రోల్మెంట్ చేయబడుతుందని తెలియజేయడం జరిగింది.మరియు మండలంలో ఉన్న ప్రతి పాఠశాలలు ఈ ఆధార్ అప్డేషన్ మరియు ఆధార్ లేని విద్యార్థులు, వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ఎన్ సుందర్, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది సీసీఓ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

### చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి

## నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి బుధ వారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోజిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇందిర, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గోన్నారు.

# జర్నలిస్టుల సమస్యల సాధనకు నిరంతరం పోరాటం చేద్దాం

టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జర్నలిస్టుల సమస్యల సాధనకు టిడబ్ల్యూజే ఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిపూర్ణం అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన టిడబ్ల్యూజెఎఫ్ తాలూకా కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల సాధనకై సంఘం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు . కొల్లాపూర్ నియోజక వర్గంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు 30 రోజులు సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేయడం అభినందనీయమన్నారు. ఇండ్ల స్థలాలు సాధించేంతవరకు రాష్ట్ర కమిటీ మీకు సంపూర్ణ మద్దతుగా ఉంటూ మీరు చేసే పోరాటాలకు మద్దతిస్తామ న్నారు. జర్నలిస్టులు వృత్తిపరంగా చిత్తశుద్ధితో పనిచేస్తూ సంఘానికి వారి సమయం కేటాయించాలన్నారు. అనంతరం కొల్లాపూర్ టి డబ్ల్యూ జే ఎఫ్ తాలూకా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రారంభించుకున్న కార్యాలయాన్ని అంతరాలు లేకుండా కొనసాగించాలని తీర్మానించుకోవడం జరిగింది .అదేవిధంగా తాలూకా కమిటీ సభ్యులు కార్యాలయ నిర్వహణ బాధ్యతలు చూసుకోవాలని తీర్మానించడం జరిగింది. కొల్లాపూర్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు సాధన కోసం కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగించాలని తీర్మానించడం జరిగింది. జర్నలిస్టుల సమస్యల సాధనకై పోరాటం చేయడానికి కమిటీ అందుబాటులో ఉండాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామచంద్రం, తాలూకా అధ్యక్షులు జలకం మద్దిలేటి ,తాలూకా ప్రధాన కార్యదర్శి బచ్చలకూర కురుమయ్య ,కోశాధికారి స్వామి ,కమిటీ సభ్యులు సురేందర్ ,మల్లేష్, రమణ ,రామకృష్ణ ,రవి ,కేశవులు ,శివ, గోవిందు, రమేష్ ,ఉస్మాన్ అలీ, సయ్యద్, విశ్రాంత ఉపాధ్యాయులు సురేందర్, మాజీ మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరాలకు మార్గదర్శకం

– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి - జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాజి మార్గమే రాజ మార్గమని కక్షల ద్వారా ఏం సాధించలేమని క్షణిక ఆవేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవడానికి మంచి అవకాశం లోక్ అదాలత్ అని దీని ద్వారా మీ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. దీనిలో క్రిమినల్, సివిల్, కుటుంబ, ఆస్తి, వైవాహిక, బ్యాంకు, విద్యుత్, చెక్ బౌన్స్ ఇలాంటి కేసుల్లో రాజీ అవకాశం ఉంటుందని పోలీస్ కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు బాధ్యత తీసుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకోవాలి - టీఎల్ అనిల్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** ప్రతి ఒక్కరు రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకోవాలని టీం లీడర్ అనిల్ అన్నారు. ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్,డాక్టర్ నిఖిల్ స్వరూప్ జిల్లా మేనేజర్ పి.విక్రమ్ ఆదేశాల మేరకు బుధవారం మహదేవపూర్ సిహెచ్సి ను పరిశీలించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ తో కలసి డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు రికార్డులను పరిశీలించారు. చికిత్స అందించడంలో సమస్యలు ఉంటే తెలపాలని రోగులను కోరారు. ఆయన వెంట ఆరోగ్యమిత్రాలు సంతోష్, రాము ఉన్నారు.

## యువతకు క్రికెట్ కిట్టులను పంపిణీ

### చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసు రెడ్డి

– యువత క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి
– క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత



**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం యువత కు క్రికెట్ కిట్ లను పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వివిధ గ్రామాలలో స్థానిక యూత్ నాయకుల వినతి మేరకు, యువత శారీరకంగా దృడంగా ఉండాలి అని, సామజిక మధ్యమాలకు దూరంగా క్రీడా నైపుణ్యలను పెంచుకోవాలి అని ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్‌లను పంపిణి చేసి, యువతను ప్రోత్సహించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 7 ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు

### ఎస్.ఐ.ముత్యం రాజేందర్



**రాయపర్తి సెప్టెంబర్ 10 ప్రజాజ్యోతి :** ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న (7) ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. వివరా ల్లోకి వెళ్తే వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామ శివారులో మంగళవారం రాత్రి ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక ఆక్రమ రవాణా చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వెళ్ళి సోదాలు నిర్వహించగా ఆక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న(7) ఇసుక ట్రాక్టర్ లను గుర్తించి పట్టుకునీ సీజ్ చేసి నట్లు రాయపర్తి ఎస్. ఐ.రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా, ఎలాంటి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేసిన, దంపింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎల్లయ్య హెచ్.సి, కానిస్టేబుల్లా గణేష్, సుమన్, సంపత్, తో కలిసి పట్టు కోవడం జరిగింది.

### రజక సంఘం అధ్యక్షులు తంగెళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో

## వీర నారి చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిలుగుల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది రజక సంఘం అధ్యక్షులు తంగెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ. తెలంగాణ రైతాంగ పోరాటంలో భూ సమస్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ ఈ సందర్భంగా ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ రజక సంఘం నాయకులు వివిధ పార్టీ నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరనారి ఐలమ్మకు జోహార్లు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి చిట్యాల ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పు కనిక ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండేతిందని గుర్తు చేశారు చాకలి ఐలమ్మ పోరాటాలను త్యాగాలను భావితరాలకు అందించాలని ఉద్దేశముతో రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు తంగెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తంగేళ్ల అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి తంగేళ్ల రాములు, తంగేళ్ల జంపయ్య, మాజీ సర్పంచ్ గూటం జోగిరెడ్డి, పెద్ది తిరుపతిరెడ్డి,తంగేళ్ల శ్రీకాంత్, తంగేళ్ల సురేష్, తంగేళ్ల ఐలయ్య, తంగేళ్ల రాజలింగు, తంగేళ్ల స్వామి, తంగేళ్ల రంజిత్, కోడూరి శ్రీనివాస్, కోడూరి గణేష్, పెద్ది శ్రీపాల్ రెడ్డి, రావుల ప్రదీప్ గౌడ్, తౌటం తిరుపతి, కెక్కెర్ల రాజు, గూటం సమ్మిరెడ్డి, గూటం రమణారెడ్డి, కుక్కల రాజు, ఆరెపల్లి రాజయ్య, ఆరెపల్లి చంద్రమౌళి, కోనేటి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తప్పని యూరియా తిప్పలు..రహదారిపై రైతుల ధర్నా





**పరకాల, సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా పరకాలలో యూరియా కొరతపై రైతులు బుధవారం ఆందోళనకు దిగారు. యూరియా అందక సాగు సీజన్ మధ్యలో తీవ్రంగా నష్టపోతున్నామంటూ పరకాల–హనుమకొండ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రైతుల ఆందోళన కారణంగా రహదారిపై రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రాకపోకలు దాదాపు గంటసేపు పూర్తిగా అస్తవ్యస్తమయ్యాయి. అత్యవసర పనుల కోసం ప్రయాణిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ధర్నా ఆరంభమైన గంటకు గానీ పోలీసులు అక్కడికి చేరుకోకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఎట్టకేలకు పరకాల ఎస్ఐ విఠల్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రైతులు మాట్లాడుతూ, వర్షాకాలం పంటల కీలక దశలో ఎరువుల కొరత తలెత్తడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులపై చిత్తశుద్ధి కొరవడమే కారణమన్నారు. రోజుల తరబడి యూరియా కేంద్రాల వద్ద వడిగాపులు పడేలా చేస్తుండడమే ఇందుకు నిదర్శనమని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నాయంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. యూరియాను తక్షణమే అందుబాటులోకి తేవాలని, సరఫరా పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తామంటూ హెచ్చరించారు.

**అధికారులు గైరాజరుపై ఆగ్రహం :** రైతులు తెలిపిన వివరాల ప్రకారం, వ్యవసాయ శాఖ అధికారులు మరియు పిఎసిఎస్ సొసైటీ అధికారులు సోమవారం ఉదయం టోకెన్లు పంపిణీ చేసినప్పటికీ మూడు రోజులు గడిచినా యూరియా పంపిణీ చేపట్టలేదన్నారు. దీంతో మంగళవారం అర్ధరాత్రి నుండే వందలాది మంది రైతులు పరకాల రైతు వేదిక వద్దకు చేరుకుని క్యూలైన్లలో చెప్పులు పెట్టి వేచి చూశారు.

బుధవారం ఉదయం 7.30 గంటలైనా అధికారులు అక్కడికి రాకపోవడంతో రైతులు తీవ్ర అసహనానికి గురయ్యారని తెలిపారు. ఆగ్రహంతో ఎట్టకేలకు జాతీయ రహదారిపై ధర్నాకు దిగినట్లు వారు పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వం యూరియా తక్షణ సరఫరా జరిగేలా చూడకపోతే తమ పోరాటం మరింత తీవ్రంగా కొనసాగుతుందని రైతులు మండిపడ్డారు. రైతుల సమస్యలపట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న పరకాల వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కామ్రేడ్ పరికిరాల భూమయ్య త్యాగాలను మరువలేనిది

**ఎంసీపీఐ యు కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి**



**శాయంపేట, సెప్టెంబర్ 10 ప్రజాజ్యోతి :** అమరజీవి కామ్రేడ్ పరికరాల భూమయ్య త్యాగాలు నేటి తరానికి ఆదర్శమని ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సభ్యులు వల్లపు ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కామ్రేడ్ భూమయ్య రెండవ వర్ధంతిని పురస్కరించుకొని నేరేడుపల్లి గ్రామంలో వారి స్తూపం వద్ద ఎంసిపిఐయు కమిటీ ఆధ్వర్యంలో తన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంసిపిఐయు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులుగా వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా, హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా నేరేడుపల్లి మాజీ ఎంపీటీసీ గా వీరు సుమారు గత 40 సంవత్సరాలుగా ఓంకార్ బాటలో ప్రయాణం కొనసాగిస్తూ తన బాల్యంలోనే పేద ప్రజల పక్షాన తనదైన శైలిలో పెత్తందారులకు వ్యతిరేకంగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై పార్టీ సభ్యునిగా మొదలై అంచెలంచెలుగా రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారన్నారు. నేడు దేశంలో ఉన్న కార్పొరేట్ మనువాద పెట్టుబడిదారి వ్యవస్థకు, భూస్వామ్య వ్యవస్థకు, దోపిడి విధానాలకు, అసమానలతో కూడిన ఆధిపత్య పాలనకు వ్యతిరేకంగా, సామాజిక ,ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం కామ్రేడ్ భూమయ్య చేసిన పోరాట స్ఫూర్తి మరవలేనిది అన్నారు. పీడిత అణగారిన ప్రజల కోసం తన అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా అనునిత్యం పేద ప్రజల ఇండ్ల సమస్యల పరిష్కారానికి సాధనపల్లి, కాట్రపల్లి, పత్తిపాక, నేరేడుపల్లి, తదితర గ్రామాలలో సర్వేలు చేసి ఎమ్మార్వో, కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లిన పోరాటయోధుడు అన్నారు. మీ ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఎంతో ఆదర్శనీయం. భూమయ్య త్యాగాన్ని ఆశయాన్ని పునికి పుచ్చుకొని కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో పనిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, సహాయ కార్యదర్శి నీల రవీందర్. జిల్లా కమిటీ సభ్యులు మంద భద్రయ్య, కూసం బుచ్చయ్య, వక్కల కిషన్, దామర కొండ రమేష్, పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి, చిలకల రాజన్న, సీతారాంరెడ్డి, శంకర్. బాబురావు. కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంగా నిలిచి పోరాడింది

– ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, సెప్టెంబర్ 10/ ప్రజాజ్యోతి :** భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంగా నిలబడి పోరాడిందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తెలిపారు. బుధవారం చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రజల పక్షాన నిలిచి విష్ణూర్ దేశముక్ రామచంద్రారెడ్డి గుండాలను ఎదిరించి పోరాడిన చాకలి ఐలమ్మని అన్నారు.రైతు హక్కుల కోసం సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని ఆ కాలంలో ఉన్న అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కొని, భూస్వాముల అణచివేతకు ప్రతిఘటించి చరిత్రలో నిలిచారన్నారు. సమానత్వం కోసం చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శంని తెలిపారు. ఐలమ్మ త్యాగాలు మరువలేనివని వారి ఆశయాలతో నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగిద్దామని తెలిపారు. కార్యక్రమంలో ఐలమ్మ వారసులు చిట్యాల శ్వేత సంపత్, రాణి, యాకయ్య, బ్లాక్, అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్,ఏఎంసి మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు జలగం కుమార్, పోగు శ్రీనివాస్, ఆది నారాయణ, అడ్డూరి రవీందర్రావు, మండల కార్యదర్శి బైరి భార్గవ్, నియోజకవర్గ యూత్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, మొలుగూరి యాకయ్య,పులి గణేష్, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, పన్నీరు వెంకన్న,పెనుగొండ రమేష్, ఎండి నజీర్, మారం శ్రీనివాస్, ఎస్సీ సెల్ గాదపాక భాస్కర్ కత్తుల బిక్షపతి ఎడవెల్లి వెంకన్న కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్‌లో 5 నుండి 9 తరగతుల వరకు మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేయుట

**పి.అపర్ణ జిల్లా సమన్వయ అధికారినీ టిజిఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్**

**రాయపర్తి, సెప్టెంబర్ 10 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో ఐదు నుండి తొమ్మిదవ తరగతి వరకు మిగిలి ఉన్న ఖాళీలను ఎంట్రన్స్ పరీక్ష రాసిన మెరిట్ లిస్టులో ఉన్నటువంటి వరంగల్ జిల్లాకు చెందిన విద్యార్థులతో నింపటం జరుగుతుంది. కావున అడ్మిషన్ పొందగోరే పరీక్ష రాసిన అభ్యర్థులు తమ హాల్ టికెట్ తో మరియు ఒరిజినల్ కుల మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో శుక్రవారం అనగా 12-9-25 నాడు ఉదయం 9 గంటలకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల రాయపర్తి నందు హాజరు కాగలరు. 9 గంటల నుండి 11గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు సీట్ల కేటాయింపు మెరిట్ ఆధారంగా ఉంటుంది. %ఖ్బు% లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

## గడీల వ్యవస్థపై గలమెత్తి, పోరాడిన వీర వనిత ఐలమ్మ



**శాయంపేట, సెప్టెంబర్ 10 ప్రజాజ్యోతి :** గడీల వ్యవస్థపై గలమెత్తి పోరాడిన ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపెల్లి రవీందర్ వైనాల కుమారస్వామి చిందం రవి నిమ్మల రమేష్ రాజ్ కుమార్ రాజు మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో "భారత వ్యాపార నమూనాలు" సదస్సు నిర్వహణ



**హసన్ పర్తి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** కిట్స్ వరంగల్ యం.బి.ఎ. విభాగం ఆధ్వర్యంలో "భారత వ్యాపార నమూనాలు" అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కి చెందిన మాజీ ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్ సర్వీసెస్ డైరెక్టర్ వి. సాయి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత వ్యాపార అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, డిజిటల్ పద్ధతులు సమయాన్ని ఆదా చేసి సామర్థ్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు గ్లోబల్ స్థాయి మేనేజర్లుగా ఎదగాలంటే ఈ తరహా సదస్సులు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వి. సతీష్ కుమార్‌లు విజయవంతంగా నిర్వహించిన ఈ సదస్సును ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి అధ్యక్షత వహించగా, విభాగాధిపతి డాక్టర్ పి. సురేందర్, డాక్టర్ డి.ప్రభాకర చారి, ఇతర అధ్యాపకులు, 180 మంది యం.బి.ఎ. విద్యార్థులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు విప్లవ జోహార్లు



**హసన్ పర్తి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహానికి హనుమ కొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీ బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను 'దొర' అని పిలిపించు కునే సంస్కృతికి చిట్యాల ఐలమ్మ చరమగీతం పాడారు" అని పేర్కొన్నారు. వెనుకబడిన కులాలపై ఉన్నత కులాల అనుచరులు అమానుష పీడనకు పాల్పడిన కాలంలో ఐలమ్మ తిరుగుబాటు జెండా ఎగురవేశారని గుర్తు చేశారు. ఈ భూమి నాది,పండించిన పంట నాది,దొరెవ్వడూ దీన్ని తీసుకెళ్లలేడు,నా ప్రాణం పోయాకే ఈ భూమి, పంట మీకు దక్కుతుంది అంటూ ఐలమ్మ చేసిన ఘోష తెలంగాణ రైతాంగ విప్లవానికి నాంది పలికిందని ఆయన పేర్కొన్నారు. దొరల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ భీమారం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాయగంటి సురేష్, డివిజన్ యూత్ అధ్యక్షుడు గుంజె సాయికుమార్, గ్రామ ప్రధాన కార్యదర్శి నాతి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరధామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**పరకాల, సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా పరకాల అమరదామంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ నివాళులర్పించి ఆమెను కొనియాడారు. నాయకులు, పరకాల రజకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకట పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు ఒంటేరు రామ్మూర్తి, మడికొండ శీను, చందుపట్ల రాఘవరెడ్డి, రజక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, శంకర్, సుధాకర్, నరసింహ రాములు, రంజిత్, నరేష్, రజక సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జీవనోపాధికి ఉద్యోగం ఒక్కటే మార్గం కాదు

**యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి**

**డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు**

తుంగతుర్తి, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి): జీవనోపాధికి ఉద్యోగం ఒక్కటే మార్గం కాదని స్వయం ఉపాధి తోనూ రాణించవచ్చని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, తుంగతుర్తి






సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో సుంకరి లింగయ్య నూతనంగా ఏర్పాటు చేసుకున్న హెల్త్ ప్లస్ రక్తపరీక్ష కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపాటి సైదులు మాట్లాడుతూ... ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తూనే యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఆదిశగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంత యువతీయువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యేక పథకాలు, రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు పప్పుల వెంకన్న, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఉపేందర్, పులుసు శేఖర్, కటకం సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక

**ఆమె తెగువ తెలంగాణలిపౌరుషాన్ని చాటి చెప్పింది**

**బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య**

తుంగతుర్తి, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి): నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ అనిమ బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ



సీతయ్య కొనియాడారు. వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ...బహుజన ఆత్మగౌరవానికి ఆమె ప్రతీక అని వ్యాఖ్యానించారు.నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు.తాను కష్టపడి పండించిన పంటను దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి గుండాలు అక్రమంగా దోచుకుంటున్న సందర్భంగా ఎర్రజెండా నాయకత్వం లో భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వం లో దొరలకు వ్యతిరేఖ పోరాటం చేసి తమ హక్కులను భూమిని దక్కించుకున్న పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు గుండగాని దుర్గయ్య, తునికి సాయిలు,గోపగాని రమేష్,మిర్యాల వెంకట్ నర్సు,చింతకుంట్ల సురేష్, సింగం లింగయ్య,గోపగాని వెంకన్న,నల్లబెల్లి వెంకటేష్, మల్లికార్జున్,వెంకటేష్, రాంబాబు సాయికిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి కొరకు పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ

పాలక వీడు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి): పేద ప్రజల అభ్యున్నత కొరకు పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, తెలుగుదేశం పార్లమెంటరీ



నియోజకవర్గ అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు పెరుమాళ్ళ సతీష్ కుమార్, జీలకర్ర రామస్వామి, అవిరేండ్ల నాగేందర్, రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలిటిబ్యూరో సభ్యుడు చిలక రాజు శ్రీను మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలను అత్యంత దయనీయంగా చూస్తున్న ఆ రోజుల్లో భూస్వామి వేలాది ఎకరాలు పేద ప్రజల భూములు ఆక్రమించిన విసునూరు రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా పేద ప్రజలను కూడగట్టి భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా మహోత్తర పోరాటం సాగించి చరిత్రలో నిలచిపోయిన చాకలి ఐలమ్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఆమె అడుగుజాడల్లో నేటి పాలకుల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ముఖ్యంగా రైతాంగ వ్యవసాయ కార్మికుల, యువజన వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల అప్రమత్తగా ఉండాలని తెలంగాణ అంటేనే చైతన్యమని, అలాంటి చైతన్యం కలిగిన యువకులు మౌనంగా ఉండడం సరికాదని, చైతన్య వంతమైన యువత ఉద్యమాల బాట పట్టాలని వారి కోరారు.

# వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**తుంగతుర్తి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టి తహసీల్దారు కు వినతి పత్రం అందించిన పలు జర్నలిస్టు సంఘాల నాయకులు**

తుంగతుర్తి, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పలు జర్నలిస్టు సంఘాల నాయకులు కమిటీల సభ్యులు తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో,నియోజకవర్గ కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని కోరారు. ప్రెస్ క్లబ్ సొంత భవనాలు



లేక జర్నలిస్టు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వేళల్లో లక్షల్లో వేతనాలు తీసుకుంటున్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు తిరిగి ప్రత్యేక సౌకర్యాలు పొందుకుంటున్నారని గుర్తు చేశారు.అలాంటిది ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిలో కొనసాగుతూ ఉచిత సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించకపోవడం చెప్పండి సరేంది కాదన్నారు. ప్రభుత్వాలు కొన్ని మీడియా సంస్థల యాజమాన్యాలను గుప్పెట్లో పెట్టుకొని ఆయా సంస్థలకు ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరింది అనుకోవడం ప్రభుత్వ బాధ్యతారహిత విధానంతో ఉండడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల జీవితాలతో ఆడుకోవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా ఎటువంటి ఖర్చు లేకుండా ఆసుపత్రి సేవలు అందుకునే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసేవి విషయంలో జాప్యం చేయకుండా వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.తమ సమస్యలు పరిష్కరించే అంతవరకు అన్ని యూనియన్ల కమిటీ సభ్యులతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఓరుగంటి శ్రీనివాస్, కొరివి సతీష్ యాదవ్, దుస్స చంద్రశేఖర్,షేక్ దస్తగిరి,ఇరుగు సైదులు,పల్లా సత్యనారాయణ,సుభాష్, కొమ్మ గాని సైదులు గౌడ్, యాతాకుల మధుసూదన్,పోతురాజు వెంకన్న, రామకృష్ణ, రాము,కొండా రవి, యాకన్న,ఎస్ కే జానీ, చింతకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ జీవితం నేటి యువతకి ఆదర్శనీయం

పాలక వీడు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి): బుధవారం రోజు పాలకీడు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి




సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్ట చాకిరి విముక్తి కోసం ఇస్సునూరు రామచంద్రారెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా నిప్పు కనుక గా పోరాడిన వ్యక్తి ఐలమ్మని ఆయన కొనియాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో కానీ, తెలంగాణ సాయుధ పోరాటంలో కానీ పాత్రలేని పార్టీలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని రెండు మతాల పోరాటాలుగా చిత్రీకరించడాన్ని అబద్ధాలు ప్రచారం చేయడంలో గాని బిజెపి ముందుందని, తన మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ విష ప్రచారం చేస్తుందని ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కులాలకు, మతాలకు అతీతంగా బందగి శోబుల్లాఖాన్ తదితరు ముస్లిం యువకులు, నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాటి యూనియన్ ప్రభుత్వం పంపించిన రజాకార్లకు వ్యతిరేకంగా, పెద్ద ఎత్తున పోరాడి అమరులైన వారి యొక్క పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నీ బాంచన్ కాలమొక్కుత అన్నటువంటి దేశ్ముక్కులను, జాగీర్దార్లను, దొరలను వ్యతిరేకించి అశేష సామాన్య ప్రజానికం పోరాటంలో పాల్గొని నాలుగు వేల మంది అమరులైన చరిత్ర, 12 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర తెలంగాణ సాయుధ పోరాటానికి ఎర్ర జెండాకు ఉందని ఆయన అన్నారు. అవకాశవాదంతో కొన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని త్యాగాలు చేసిన వీరులను, కులాల పేరిట,మతాల పేరిట వాడుకుని గడుపుకోవాలని చూస్తున్నార ని ఆయన వాపోయారు.తెలంగాణ ప్రజలు ఎంతో చైతన్యవంతులని నిజాలను అర్థం చేసుకుంటారని, ఇప్పుడున్న తరాలు ఎర్రజెండా నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను అర్థం చేసుకొని, కొంతమంది తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న వారికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో బిజెపి మతోన్మాద పార్టీని ఎండగట్టాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా ప్రజాస్వామిక లౌకిక అభ్యుదయ భావాలు కలిగిన వామపక్ష శక్తులు, కవులు, కళాకారులు పెద్ద ఎత్తున తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు విజయాలను ఈ తరానికి తెలియజేసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని చెప్పేసి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, మాజీ సర్పంచ్ గుర్రం ధనమూర్తి,సిపిఎం నాయకులు మల్లారెడ్డి,మాతంగి ఏసురత్నం, పొదిల అంజి, భోగాల రాఘవరెడ్డి, కొండ శీను, ధీరావత్ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

ఆలేరు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి): గోరంట్ల నిర్మాణ పనులు వేగవంతం



చేయాలని ఆలేరు మార్కెట్ ఛైర్పర్సన్ ఐనలా చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మాణంలో ఉన్న నూతన గోదాముల పనులను బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ గోదాములను అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలి. పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి అని కాంట్రాక్టర్‌కి సూచించారు. మార్కెట్ యార్డ్‌లో ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు తమ పంటను సురక్షితంగా నిల్వచేసుకునే వీలుంటుంది. రైతుల ప్రయోజనమే మా ప్రాధాన్యం. ఈ గోదాములు పూర్తయిన తర్వాత రైతులకు మరింత సౌకర్యం కలుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, సంబంధిత ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

**దొరలపై తిరుగుబాటు చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ**

కోదాడ టౌన్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి): తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులు




అర్పించారు. ఈ సందర్భంగా పలువురు రజక సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పాత్ర మరువలేనిదని భూమికోసం, భుక్తి కోసం పేద,బడుగు బలహీన వర్గాల కోసం దొరలపై, పెతందార్లపై ఆమె రాజీలేని పోరాటం చేశారని ఆమె సేవలను కొనియాడారు. నేటి తరం ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయల సాధన కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు. సట్టు నాగేశ్వరరావు, పిల్లుట్ల కృష్ణయ్య,సట్టు ఎల్లయ్య, నాగేంద్ర, లింగయ్య, సింహాచలం, రాంబాబు, సతీష్, సురేష్,గోపాలకృష్ణ, వెంకన్న, వీరయ్య, కోటి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో వేగంగా అబివృద్ధి పనులు

పాలకవీడు, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి): పాలకవీడుమండలంలోని శూన్యపహాడ్ గ్రామంలోమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎస్డీఫ్ నిధుల నుంచి మంజూరైన 5 లక్షల రూపాయల సీసీ ,డ్రెయిన్,రొడ్డు పనులకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమావత్ నీమా నాయక్ స్థానిక నాయకులతో



కలిసి శంకుస్థాపన చేశారు.ఇట్టి పనులకు సహకరించిన మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు,మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్,మాజీ జడ్పిటీసీ బుజ్జి మోతీలాల్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీక్య మాజీ ఉప సర్పంచ్ శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు కేశ్య నాయక్, ఉప అధ్యక్షులు అబ్రహం, సీనియర్ నాయకులు గొల్య ,నంద ,బొడ్కస్వామి ,రతన్ సింగ్ మీట్య,చందర్ సింగ్,శ్రీను,శక్రు కేస్య,అర్జున్,నవీన్,ధ స్య ,దేవ సైదా చిట్టిబాబు,హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**ట్యాంకు బండి పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి...**

**-ఘనంగా చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు**

హుజూర్ నగర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి) భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన దీర వనిత వీరనారి చాకలి ఐలమ్మ, ఆమె పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని పట్టణ రజక సంఘం



లాండ్రీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఇందిరాల నరసింహారావు, ఇందిరాల రాంబాబు,అలవాల ఉపేందర్ అన్నారు.బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఐలమ్మ చిత్ర పటానికి సంఘం సభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఐలమ్మ స్ఫూర్తిని త్యాగాన్ని మరిచారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఐలమ్మ వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్,అంజి,శ్రీనివాస్,నరసింహరావు, పిచ్చయ్య, నరసింహ రావు,సైదులు, కోటయ్య,బ్రహ్మం, సాయిబాబా, తిరపయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కులు పంపిణీ

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి ): ముఖ్యమంత్రి సహాయ నిధి ( ఎల్ వో సి ) ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కును మండల కేంద్రంలోని ఏపీ. లింగోటం గ్రామానికి చెందిన షేక్ నన్నబి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న వారికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో చెరువుగట్టు మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎల్ ఓ సిచెక్కులనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చేరుకు నాగరాజు, నియోజకవర్గ యువ నాయకుడు కొరివి శివరాం, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బైరెడ్డి గోపాల్ రెడ్డి, తండు సైదులు, ఓరుగంటి శివకుమార్, మేడబోయిన కళ్యాణ్, బెల్లి మహేష్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నిర్మూలనే లక్ష్యంగా ఆరోగ్య శిబిరాలు




**భిక్కనూరు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వైద్యాధికారి యమీమా ఆధ్వర్యంలో మండలంలోని ఏడు ఉపకేంద్రాలలో ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరిగింది. ఇందులో ఫీవర్ సర్వే మరియు మలేరియా, డెంగ్యూ రాపిడ్ టెస్టులు నిర్వహించారు. మండలంలోని అన్ని ఉపకేంద్రాలలో జరుగుతున్న ఆరోగ్య శిబిరాలను వైద్య విస్తరణాధికారి వెంకటరమణ ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యాధికారి యమీమా మాట్లాడుతూ.. ఈ ఆరోగ్య శిబిరాలు ఈనెల 15వ తారీకు వరకు కొనసాగుతాయని, సీజనల్ వ్యాధుల నిర్మూలనే లక్ష్యంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సను అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు, మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తాం

– వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ టి యాదగిరి రావు




**సిరికొండ: సెప్టెంబర్, 10 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు అధ్యాపకుల పరిచయ కార్యక్రమానికి ప్రొఫెసర్ సిహెచ్ ఆరతి అధ్యక్షత వహించగా వైస్–ఛాన్సర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ టి యాదగిరిరావు మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ కళాశాల సుదీర్ఘ స్వప్నమని పేర్కొన్నారు. ఈ స్వప్నాన్ని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, విద్యావంతుల, మీడియా మిత్రుల కోరిక మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారు జీవో నెంబర్ 32 ద్వారా తెలంగాణవిశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాల కల నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంజనీరింగ్ కళాశాల మంజూరు గురించి పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయానని ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలకు ఇంజనీరింగ్ విద్యను అందించేందుకు తెలంగాణవిశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకుఅనుమతించారని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఇంజనీరింగ్ లో జాయిన్ అయినా విద్యార్థిని విద్యార్థులకు అడ్వాన్సడ్ సాంకేతికపరమైన బోధనా పద్ధతులతో నాణ్యమైన, నైపుణ్యాన్ని అభివృద్ధి పరిచే విద్యను అందిస్తామని ప్రభుత్వనిబంధనల మేరకు అందరికీ హాస్టల్ వసతి కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రతిష్టాత్మక మైన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన ఈ ప్రాంత శాసనమండలి సభ్యులు, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు షబ్బీర్ అల్లి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదనమోహన్ రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఇంజనీరింగ్ కళాశాల మంజూరులో సాంకేతికంగా సహకరించిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డి కృషిని ప్రశంసించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ నందిని, ప్రొఫెసర్ అతిక్ సుల్తాన్ గోరి, ప్రొఫెసర్ భ్రమరాంబిక, ప్రొఫెసర్ నీలిమ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు టీచింగ్,నాన్ –టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## గొర్రెలకు మేకలకు పీపీఆర్ వ్యాక్సిన్ టీకాలు



**మోర్తాడ్ 10( ప్రజా జ్యోతి )** మండలంలోని దొనకల్ గ్రామంలో బుధవారం పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు పీపీఆర్ వాక్సిన్ పీకలను ఉచితంగా వేస్తున్నట్టు మండల పశువైద్యాధికారి గౌతమ్ రాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పి పి ఆర్ వ్యాధి అనేది జీవాలకు అధిక జ్వరము కళ్ళు ఎర్రగా మారటం నోటిచిగులపై తెల్ల పొక్కులు రావడం వంటి లక్షణాలు ఉంటాయని అందువల్ల పశు యజమానులు సకాలంలో టీకాలను వేయించాలని సూచించారు. గ్రామంలో 860 గుజరాలకు 69 మేకలకు ఉచిత టీకాలను ఇవ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పశు సిబ్బంది ప్రభాకర్ ప్రభాస్ జీవ పెంపకదారులు బాస పెద్ద మల్లేష్ బీ మహిపాల్ బి మహేందర్ గంగుల రాజన్న మధుకర్ దిక్కుల మహేందర్ భాస రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుమీద చెట్టు కొమ్మలను

## తొలగించిన కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి



**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 10,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ నుండి కోనసముందర్ వెళ్లే ప్రధాన రహదారిపై గత వర్షాలకు ఒక భారీ చెట్టు కొమ్మల విరిగి రోడ్డుపైన వేలాడుతూ ప్రమాదకరంగా మారింది. చాలా రోజులుగా రోడ్డు మీదకు వంగి వేలాడుతూ ఉండడం వల్ల ఎప్పుడైనా వాహనాలు ఢీకొని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నా,ఎవరూ పట్టించుకోకుండా ప్రయాణం కొనసాగిస్తున్నారు. నాకేమీ కాలేదు కదా అనే నిర్లక్ష్య భావనతో చాలామంది మౌనంగా వెళ్లిపోవడం వల్ల,ఆ చెట్టు కొమ్మలు అక్కడే అలాగే ఉండిపోయాయి. ప్రయాణికులు ఎప్పుడైనా ప్రాణాపాయానికి గురయ్యే పరిస్థితి ఉందని గమనించిన కమ్మర్పల్లి ఎస్ ఐ అనిల్ రెడ్డి తక్షణమే చర్యలు చేపట్టారు. సిబ్బందితో కలిసి రోడ్డుపై వేలాడుతున్న చెట్టు కొమ్మను తొలగించి, ప్రయాణికుల ప్రాణాలను కాపాడే మార్గం ఎంచుకున్నారు రహదారిపై ప్రయాణించే వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు మాట్లాడుతూ మనలో చాలామంది ఆ చెట్టు కొమ్మను చూసిన కూడ, ఎవరు ఐన తొలగిస్తారులే అని వదిలేశారు. కానీ ఎస్ ఐ స్వయంగా ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించడం సంతోషకరమైన విషయమని అని పలువురు అన్నారు. ఈ సంఘటన ఒక విషయం స్పష్టంచేసింది. చిన్న సమస్యను నిర్లక్ష్యం చేస్తే అది, పెద్ద ప్రమాదాలకు దారి తీస్తూ దని,కమ్మర్ పల్లి పోలీసుల చొరవ తో ప్రాణాపాయలు తప్పుతాయని,పోలీస్ సిబ్బందికి ప్రయాణికులు ధన్యవాదాలు తెలిపారు.

### చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వీరనారికి

## నివాళులర్పించిన మండల అధ్యక్షుడు



**ఇందల్వాయి మండల ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్. 10** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో బుధవారం చాకలి ఐలమ్మ 4వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు రజాకులు ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జితేందర్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ. సాయుధ రైతాంగ పోరాటానికి. స్ఫూర్తినిచ్చిన వీరనారి. చాకలి ఐలమ్మని గుర్తు చేశారు. ఆమె చేసిన త్యాగాలు ఇంత అంత కావని జితేందర్ అన్నారు. రజకులంతా ఆమె బాటలో నడవాలని. కలిసికట్టుగా ఉన్నప్పుడే ఆమె యొక్క స్ఫూర్తిని మనం సాధిస్తామని జితేందర్ అన్నారు. రజకులంతా ఐక్యతగా ఉన్న నాడే చాకలి ఐలమ్మకు నిజమైన నివాళులర్పించినట్టు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. సొసైటీ శ్రీకాంత్. దేవర నవీన్. శ్రీపతి సత్యవా. మానస.జ్యోతి. కిషన్. అంజయ్య తదితరులు పాల్గొన్నారు

### సీఎం సభ బందోబస్తు

## ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10. (ప్రజాజ్యోతి)** జిల్లాలో ఈనెల 15న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీసు అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, బుధవారం సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతం, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు మరియు వీఐపీ రాకపోకల మార్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణ, వి.ఐ.పి రాకపోకలు, భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాల్లో సైన్ బోర్డులు, దిశా సూచికలు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని, ప్రతి విభాగంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి , కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్ , దేవునిపల్లి ఎస్సై తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**మోర్తాడ్ సెప్టెంబర్10( ప్రజా జ్యోతి)** దళిత సంఘం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మోర్తాడ్ లో తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. పోరాట యోధురాలు భూమి కోసం ముక్తి కోసం ఆలూ పెరుగు పోరాటం చేసిన త్యాగమూర్తి కొనియాడారు ఈ కార్యక్రమంలో దళిత సంఘ అధ్యక్షులుఎం రాజారాం ఉపాధ్యక్షులు ఎం గంగాధర్ ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ అంబేద్కర్ సంఘ సభ్యులు రాజు సంజయ్ గంగాధర్ మండల అంబేద్కర్ సంఘం డి ఎస్ ఎస్ సంఘం తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు క్విజ్ పోటీలు



**మోర్తాడ్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు పిఎస్ లెవెల్ హై స్కూల్ లెవెల్ విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మోర్తాడ్ నందు క్విజ్ పోటీలను బుధవారం మండల విద్యాశాఖ అధికారి డి సమ్మిరెడ్డి నిర్వహించినట్టు తెలిపారు. క్విజ్ పోటీలకు ఆర్పీలుగా జి రాజేందర ఏం స్వప్నరాణి జడ్జిలుగా వ్యవహరించరని అన్నారు. అనంత రం కాంపిటీషన్లో విజేతలకు మండల విద్యాశాఖ అధికారి డి సమ్మిరెడ్డి బహుమతులను అందించారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఎం శ్రవణ్ ఎంజేపీటీబీడబ్ల్యూ ఆర్ఎస్ ప్రథమ స్థానంలో ఉన్నత పాఠశాల స్థాయిలో కే వనిత జెడ్ పి హెచ్ ఎస్ సుంకేట్ ప్రథమ స్థానం విజేతలుగా నిలిచారు ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఐలమ్మ వర్ధంతి

## సందర్భంగా ఘన నివాళులు



**రాజంపేట, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాజంపేట మండల కేంద్రంతో పాటు పొందుర్తి, శివాయిపల్లి, ఆరేపల్లి, ఆర్గొండ, అన్నారం, కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం, సిద్దాపూర్ గ్రామాల్లో ఘనంగా నివాళులర్పించారు. భూపోరాటం ద్వారా లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ కావడానికి కారణమైన ఐలమ్మను స్మరించుకున్నారు. 1985 సెప్టెంబర్ 10న ఆమె అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ “ఐలమ్మ పోరాటమే మన రజకుల భూహక్కుల సాధనకు దారితీసింది. ఈరోజు మన ఏ గ్రామంలో అయినా మనకు ఉన్న భూములు ఐలమ్మ త్యాగాల ఫలితమే” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో రజక సంఘం సభ్యులు, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



### బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

## తెలంగాణ వీరనారి చాకలి ఇలమ్మ వర్ధంతి



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీ ఎల్.బి. చందర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీనా చాకలి ఇలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ “చాకలి ఇలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి చిహ్నం. దళిత%–%బహుజన సమాజానికి ఆమె ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం, రాజయ్య , శ్రీకాంత్,నాగరాజు, రాజేశ్వర్, పవన్, అశ్వక్, సునీత, విజయ,జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా

## నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

– గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి విజయపాల్ రెడ్డి





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10. (ప్రజాజ్యోతి)** పాల్వంచ మండలంలోని ఇస్సాయిపేట్, పాల్వంచ గ్రామాలలో మరియు మాచారెడ్డి మండలంలోని లక్ష్మీరావులపల్లి గ్రామంలోని వివిధ నిర్మాణదశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పర్యటించి లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించినారు మరియు వారి యొక్క సందేహములను నివృత్తి పరిచారు. ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరములను మరియు లబ్ధిదారులు ఏదైనా వివరములు మరియు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించడం జరిగింది. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి అవసరమగు ఇసుకను ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి,లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా సరఫరా చేయబడుటకు వివరములను తెలియజేసినారు. ఇట్టి గృహ నిర్మాణములకు సంబంధించి ఎవరికిని ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఇవ్వకూడదని తెలియజేయడం జరిగినది. లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఇందిరమ్మ వెబ్సైట్లో స్వయంగా తెలుసుకోవచ్చునని ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వ వెబ్సైట్ గురించి తెలియజేసినారు. ఇట్టి పర్యటనలో భాగంగా పాల్వంచ మండలములో నిర్మించినటువంటి నమూనా గృహమును సందర్శించి లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తక్కువ ఖర్చుతో దృఢంగా ఇంటి నిర్మాణం చేసుకొనుటకు అవగాహన కల్పించినారు. ఇట్టి కార్యక్రమంలో వై సుభాష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్), ఎం శ్రీనివాస్ ఏ ఈ (హౌసింగ్), ఎంపీడీవో లు పాల్వంచ మరియు మాచారెడ్డి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆరేపల్లి, ఆరేపల్లి తాండలో వైద్య శిబిరం



**రాజంపేట సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని ఆరేపల్లి, ఆరేపల్లి తాండ గ్రామాలలో రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, ముఖ్యంగా వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించామని తెలిపారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడంతో పాటు జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్తపరీక్షలు నిర్వహించామని చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు విస్తరించే అవకాశం ఉందని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, పర్యవేక్షకులు మహమ్మద్ మంజూర్, గంగామణి, ఏఎన్ఎంలు రజిత, చంద్రకళ, వైఆర్జీ కేర్ లింక్ కార్మికురాలు లావణ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరగాలి



**భిక్కనూరు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండల పరిధిలోని బాగిర్తి పల్లి గ్రామం నుండి వైద్యాధికారి యామిమా ఆదేశాలతో ,గర్భిణీ స్త్రీలను మెరుగైన వైద్య పరీక్షల కొరకై ప్రభుత్వ వాహనం 102 లో కామారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి లో గైనకాలజిస్ట్ సూచనల కొరకై 9 మంది గర్భిణీ స్త్రీలను ఆశా కార్యకర్తలు హంస, మంజుల తీసుకొని వెళ్లారు. ప్రభుత్వా సుపత్రిలో సహజ ప్రసవాలు జరిగే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.

### ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ

## రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి





**జహీరాబాద్ సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** జహీరాబాద్ మండల పరిదధిలోని శేఖాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న హజ్రత్ షేక్ షాబుద్దీన్ షయీద్ ఉర్స్ ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిద్దం.జ్వల్ రెడ్డి పాల్గొని అత్యంత భక్తి శ్రద్దలతో దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేసి చాదర్ సమర్పించారు. అనంతరం వారు మాట్లాడు తూ శేఖాపూర్ గ్రామంలో షాబుద్దీన్ షయీద్ ఉర్స్ ఉత్సవాలు ప్రతి ఏటా వైభవంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, శేఖాపూర్ గ్రామ మాజీ యంపిటిసి నర్సింహులు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇమామ్ పటేల్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అక్బర్, హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్ పాటిల్, జగదీశ్వర్ రెడ్డి, నథానెయల్, అరుణ్, బి. మల్లికార్జున్, హర్షద్ పటేల్, రాజు నాయక్, రవీందర్ చౌహాన్, హాఫీజ్, అక్షయ్ జాడే, జుబెర్ పటేల్, బి.గోపాల్, గౌసోద్దీన్ పటేల్, నిజాం, జగన్, రబ్బానీ మరియు దర్గా కమిటీ నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆయా మండలాల నాయకులు, మాజీసర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### అణచివేతలకు వ్యతిరేకంగా

## ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి )10 సెప్టెంబర్ :** సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయక జీవితం నేటి తరాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ40 వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిట్యాల చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ కలక్టరేట్ ఎ ఓ. యూనస్ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగుస్వామి, బి.సి. సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం, సహాయ వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్, కార్యాలయ సిబ్బంది తో కలిసి కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సాయుధ ఉద్యమ సమయంలో ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు ఎనలేనివి అన్నారు. ఆమె స్ఫూర్తి తో సబ్బండ వర్గాల సంక్షేమం, మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, రజక సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా నిర్వహించిన

## చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి కార్యక్రమం



**రేగోడ్ ప్రజాజ్యోతి (10 సెప్టెంబర్):** మండల కేంద్రమైన రేగోడ్ లో చాకలి ఐలమ్మ 40 వర్ధంతి ని ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల రజక సంఘం అధ్యక్షులు రాములు తెలిపారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ తెలంగాణ రైతంగ సాయుధ పోరాట సమయంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం , గడీల పాలనకు విముక్తి కోసం చేసిన వీర వనిత తరతరాలకు స్ఫూర్తిదాయకం. ఆ రోజుల్లో దొరల పెత్తనాన్ని ధిక్కరించి బహుజన వీర వనితగా అనేక ప్రజా పోరాటాలకు స్ఫూర్తి విసునూరు దొర గుండాలనేదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు ఈ కార్యక్రమంలో రేగోడు మాజీ ఉపసర్పంచ్ మానేయ్య అంజిరెడ్డి వీరప్ప మల్లేశం రజక సంఘం సభ్యులు నర్సింలు విట్టల్ పండరి రాజు నారాయణ శివ శంకర్ లక్ష్మణ్ విట్టల్ యాదయ్య ప్రవీణ్ సాయిలు ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

### పెండింగ్లో ఉన్న మున్సిపల్

## కార్మికుల వేతనాలు తక్షణమే ఇవ్వాలి

– విధులు బహిష్కరించి ఆఫీస్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా, బయటయింపు







**జహీరాబాద్, సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )**పట్టణంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి ధర్నా, చేసి బైటాయించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కార్మికులను కనీసం పట్టించు కోకుండా వేతనాలు ఇవ్వకుండా ఈ రకంగా వ్యవహరించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని తక్షణమే వేతనాలు విడుదల చేయాలని, నెలలు గడుస్తున్నా సరే కనీసం వేతనాలు ట్రెజరీల ద్వారా విడుదల చేయకపోవడం సరైన పద్ధతి కాదని, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ద్వారా రావాలని ఎస్టీవో వారు చెబుతున్నా రని ఇలాంటి సమస్యలను పరిష్కరించకుండా కేవలం కాలయాపన చేయటం సరైన పద్ధతి కాదని, తక్షణమే వేతనాలు ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. తక్షణమే సమస్య పరిష్కారానికి అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వేతనాలు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ యూనియన్ నాయకులు యశోదమ్మ, సంజీవ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్ట నిబంధనలను పాటించని ఎంఆర్ఓ

– దరఖాస్తు ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా వీడని నిర్లక్ష్య వైఖరి – ఎంఐఎం పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని





**జహీరాబాద్, సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్)** సమాచార హక్కు చట్టం 2005 నిబంధనలను పాటించకుండా తన నిర్లక్ష్య వైఖరిని వ్యక్తపరుస్తున్నాడు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు తమ పనులకు జవాబు దారీగా ఉండాలని నిర్దేశించడం, పనుల పారదర్శకత కోసం ప్రజాస్వామ్య ప్రక్రియను మెరుగుపరచడం పౌరుడికి కావాల్సినటు వంటి సమాచారం పొందుటకు సమాచారకు చట్టాన్ని అమలులోకి తెచ్చి సంబంధిత అధికారి ప్రజల కోరిన సమాచారాన్ని ఇవ్వా లన్న ఆదేశాలు సంబంధిత అధికారులు కలిగి ఉన్నప్పటికీ సంబంధిత సమాచారం కలిగి ఉండి సమాచారం ఇవ్వకుండా నాలుగు నెలలుగా నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తున్నాడు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల తాసిల్దార్ తిరుమలరావు మండల పరిధిలోని వ్యవసాయ, వ్యవసాయతర భూముల వివరాల సమాచారం కోరగా ఇప్పటివరకు దాదాపు నాలుగు నెలలు గడుస్తున్న సమాచారం ఇవ్వలేదని ఝరాసంగం మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ రబ్బాని అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం జూలై 11.2025 రోజున ఎంఆర్ఓ ను సమాచారం కోరగా ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదని పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగిన ప్రతిఫలం లేకుండా పోయిందని వాపోయారు.అధికారుల నిర్లక్ష్యంతో భూముల వివరాల అడిగిన బ్యాంకులో నువ్వు ఉన్నవారికి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని అనుమానంతో రైతుల వద్ద డబ్బులు వసూలు చేసి దోచుకుంటున్నారని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని, అధికారుల అండ చూసుకోనీ భూములు రిజిస్ట్రేషన్లు చేస్తున్నా వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు దాదాపు నాలుగు నెలలు కావస్తున్న సమాచారం ఇవ్వలేదని కార్యాలయానికి ఎప్పుడు వెళ్లిన అందు బాటులో ఉంటూ ఏ సమాధానం ఇవ్వ లేదన్నారు. ఆర్డిఓ అధికారి కార్యాలయం, పౌర సమాచార అధికారి అప్పిలేటుకు వెళ్లి ఫిర్యాదు చేస్తానని అన్నారు.

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

– ఝరాసంగం ఎస్ఐ క్రాంతి కుమార్ పటేల్

– సెప్టెంబర్ 13 న జరగనున్న జాతీయ లోక్–అదాలత్ను సద్వినియోగం చేసుకోండి

– రాజీ మార్గమే..రాజ మార్గం! రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడవచ్చు



**జహీరాబాద్, సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ క్రాంతి కుమార్ పటేల్ ఈ సందర్భంగా ఎస్ఐ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. క్షణికా వేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్ –అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోకూడదని అన్నారు. మండల వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీపడేలా జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

**– రాజీ పడదగిన కేసులు**

క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, లి సివిల్ తగాదా కేసులు, లి ఆస్తి విభజన కేసులు, – కుటుంబపరమైన కేసులు, లి వైవాహిక జీవితం సంబంధిత కేసులు,లి బ్యాంకు రికవరీ, లి విద్యుత్ చౌర్యం, లి చెక్ బౌన్స్ కేసులు కేసుల్లో ఇరువర్గాల మధ్య రాజీకి అవకాశం ఉంటుంది అన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు. జాతీయ లోక్–అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని అన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తి చిరస్థాయిగా నిలుస్తుంది



**సిద్ధిపేట , సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి) :** ప్రజలలో ఆవేదన, ప్రతిఘటన, ధైర్యం కలగజేసిన ఐలమ్మ స్ఫూర్తి ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తుందని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు అన్నారు.బుధవారం తెలంగాణ ఉద్యమ యోధురాలు, ధీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట పట్టణ సిరిసిల్ల రోడ్లో ఉన్న ఐలమ్మ కాంస్య విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం సామంతుల దమనకాండకు ఎదురొడ్డి పోరాడిన ధైర్యవంతురాలన్నారు. ఆమె పోరాటం నేటి తరాలకు ప్రేరణ అని , తెలంగాణ స్త్రీ శక్తి, రైతు శక్తి ఏ విధంగా అణచివేతకు వ్యతిరేకంగా నిలబడిందో ఐలమ్మ చరిత్రలో సాక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్, బీఆర్ఎస్ నాయకులు భూపల్లి శ్రీహరి, గోపాలపురం నాగరాజు, బంధారం రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా చాకలి

## ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు



**చేర్యాల సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):** అధిపత్య పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాట రణ నినాదాన్ని మోస్తూ దొరలను గడీలనుంచి ఉరికించి తెలంగాణ ప్రజల అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడిన వీరవనిత, తెలంగాణ పౌరుషాన్ని,త్యాగాన్ని, పోరాటాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు శివగారి అంజయ్య ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజార్ వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా చేర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ అంకుగారి స్వరూపా రాణి శ్రీధర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య గారు హాజరై ఐలమ్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, వైస్ చైర్మన్ రాజీవ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి ,మాజీ మాజీ కౌన్సిలర్ మంగొలు చంటి ,రజక విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలేటి రమేశ్, రాచకొండ శ్రీను, బండకింది కర్ణకర్ ,మంచాల కొండయ్య, బుట్టి అగమల్ల, తుమ్మలపల్లి శ్రీనివాస్,టిఎమ్మార్పీస్ అధ్యక్షుడు భూమిగారి రాజేందర్,రాళ్ళబండి పరిపూర్ణము, బూరగోని తిరుపతి గౌడ్,తుమ్మల్లపల్లి అంజయ్య, రామగల్ల బాబు,చింతల పరుష రాములు,పచ్చిమడ్ల మానస,తుమ్మల్లపల్లి పవన్,పాక బాలయ్య,రాము,ఆవుశర్ల వెంకటేష్, పాక శ్రీకాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

### వీరనారీ చిట్యాల ఐలమ్మ

## 40వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కొండపాక సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** సిద్దిపేట జిల్లా బందారం గ్రామంలో వీరనారీ చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణలో దళిత%–%బహుజన ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ఐలమ్మ స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే సంఘం సభ్యులు దుర్గయ్య రాజు, నర్సింలు, సాయిలు, ఆంజనేయులు, సర్వయ్య, శంకర్, లక్ష్మణ్, భాను తదితరులు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పుష్పాంజలులు సమర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ అనేది తెలంగాణలో భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన సాహసవంతురాలని, ఆమె త్యాగాలు, ఆత్మవిశ్వాసం ఈ తరం యువతకు మార్గదర్శక మన్నారు, బహుజన సమాజం ఐక్యంగా నడిస్తేనే ఐలమ్మ కలలు నిజమవుతాయని తెలిపారు.

## చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి



**సిద్దిపేట, సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి) :**భూమి కోసం, భుక్తి కోసం పోరాడి దొరల గడీలు కూల్చిన ధైర్యవనిత చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని నేషనల్ ధోబీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారి డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు వద్ద ఐలమ్మ నలభై వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయ్ గణేష్ మాట్లాడుతూ, ఒక్క రజక జాతి కోసం కాదు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ పోరాటం చేసింది. జాతి ఐక్యతకు ఐలమ్మ చిహ్నం. ఆమెను తెలంగాణ తల్లిగా గుర్తించాలన్నారు. ప్రతి గ్రామంలో ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేసి ఐక్యతను చాటాలని, ప్రజలు తమ హక్కుల సాధన కోసం ఐలమ్మ చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతరాజు రమేష్, జిల్లా నాయకులు నరేశ్, సిబ్బుల స్వామి, లచ్చపేట స్వామి, నిరంజన్, శ్యాం తదితరులు పాల్గొన్నారు

## శాలివాహన విగ్ర నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేత

**నంగునూర్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన నంగునూరులో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నిర్మించే శాలివాహన విగ్రనిర్మాణం కోసం బుధవారం నాడు పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు అనంతారం రఘుపతి గోవిందారం రవి రాధారం శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



### విశ్వ బ్రాహ్మణ

## సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షునిగా గంగాధర్ చారి



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి విశ్వాబ్రాహ్మణ సంఘము నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పబ్బోజు గంగాధర్ చారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా పోలోజు శ్రీనివాస్ చారి కార్యదర్శిగా నేమిలి రమేష్ చారి, కోశాధికారిగా డాకూరి కాళిదాసు చారి, గౌరవ అధ్యక్షులు గా డాకూరి సత్యనారాయణ చారి, గౌరవ సలహా దారుగా డాకూరి లక్ష్మినారాయణ చారి, డాకూరి సత్యనారాయణ చారి, సత్తయ్య చారి, కార్తీక్ చారి, బ్రాహ్మచారి, రాజారామ్ చారి లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నూతన అధ్యక్షుడు గంగాధర్ చారి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ అభివృద్ధి కై తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## కొలన్ హన్మంత్ ప్యానెల్ ఘన విజయం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 10-సీ లోని విజయ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ కమిటీ (ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ) ఎన్నికలు మంగళవారం కాలనీలోని కల్చరల్ సెంటర్ హాల్ లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కొలన్ హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఆయన ప్యానెల్ తరపున పోటీ చేసిన 11 మందిలో 10 మంది విజయం సాధించారు. కొలన్ ప్యానెల్లో ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీ లో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి విజయం సాధించారు. మాజీ మంత్రి రెడ్యానాయక్పై ఆయన గెలుపొందారు. విమెన్ క్యాటగిరీ వి. సీతామాధురి, ఓపెన్ క్యాటగిరీ పి.గాయత్రీ లత, కే ముత్యంరెడ్డి, పి.రవీంద్ర, వై.రంగారావు, ఎం.సురేందర్రెడ్డి, ఎన్.సూర్యప్రకాశరావు, ఏ.సందీప్రెడ్డి, కొలన్ హన్మంత్ రెడ్డి గెలుపొందారు. రంజిత్రెడ్డి ప్యానెల్ లో అనుపమరెడ్డి ఒక్కరే విజయం సాధించారు. ఇదిలా ఉండగా మొత్తం 304 ఓట్లకు గాను 227 ఓట్లు పోలయ్యాయి. రంజిత్ రెడ్డి ప్యానెల్, హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఈ ఎన్నికల్లో పోటీ చేశాయి. మేనేజింగ్ కమిటీలో 11 మంది కార్యవర్గ సభ్యులకు గాను ఈ ఎన్ని కలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారంతా మరో సమావేశం ఏర్పాటు చేసుకుని చీఫ్ అడ్వైసర్ గా(నగర్ కర్నూల్ ఎంపీ) మల్లు రవి, అధ్యక్షులు గా కొలన్ హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్ సూర్య ప్రకాష్ రావు, జనరల్ సెక్రెటరీగా ఏ సందీప్ రెడ్డి, కోశాధికారిగా వి. సీతామాధురి మరియు కమిటీ మెంబర్లగా కె. ముత్యం రెడ్డి, పి. రవీంద్ర, ఏం. సురేందర్ రెడ్డి, పి. గాయత్రీలత, సి. అనుపమ రెడ్డి ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మహిళలు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. జఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

## సంచలన వార్త కథనాలతో దూసుకుపోతున్న ప్రజాజ్యోతి

- గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక నిత్యం సంచలన వార్త కథనాలను ప్రచురిస్తూ పాఠకులకు చేరువవుతుందని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో ప్రజాజ్యోతి దినపత్రికను ఆసక్తిగా చదువుతూ ఆయన మనసులోని మాటను వెల్లడించారు.నేడు సమాజంలో నెలకొన్న ప్రజా సమస్యలపై వార్త కథనాలు ప్రచురిస్తూ మరింత ముందుకు సాగుతూ లక్షల మంది పాఠకుల హృదయాలకు చేరువ కావాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

- చాకలి ఐలమ్మ స్ఫూర్తి, పోరాటం యావత్ తెలంగాణ ప్రజానీకానికి ఆదర్శం




**పరిగి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలతో ప్రజ సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ కొమురె లక్ష్మన్న, సామాజికవేత్త దేవనోనిగూడెం వేంకటన్న, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, సిపిఐ డివిజన్ కార్యదర్శి పీర్ మహమ్మద్, జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం హోహర్నిషలు కృషి చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. అదేవిధంగా విస్నూరి దొర రామచంద్ర రెడ్డికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేసి పేద, బీద వర్గాలకు సమానంగా భూములు పంచి దున్నేవాడికే భూమి కావాలని చివరి శ్వాస వరకు ఉద్యమించిన మహాయోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రజక సంఘం నాయకులు రాములు, ఎర్రగడ్డ పల్లి మొగులయ్య, చాకలి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్,సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి) :** చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాహసం, సేవా తత్వం, మానవీయతకు ఐలమ్మ తమ సాహసాల ద్వారా ఉదాహరణగా నిలిచారని ప్రశంసించారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ప్రజలకు సామాజిక న్యాయం దొరకడం లేదని, చాకలి ఐలమ్మ లాంటి నిస్వార్ధ నాయకులను ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయం వైపు ప్రభుత్వాలు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చాకలి ఐలమ్మను తమ ప్రచార కోసం వాడుకుంది తప్ప ఆమె ఆదర్శాలను అనుసరించలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆమె మార్గంలో ఆదర్శవంతంగా ముందుకు నడిచేందుకు అంకితభావంతో ప్రయత్నిస్తుందన్నారు. మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును పెట్టడమే ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు.రూ.550 కోట్లతో ఆ విశ్వవిద్యాలయాన్ని అత్యాధునికంగా తయారు చేస్తున్నారని తెలిపారు. చాకలి ఐలమ్మ అంటే కేవలం రజక కుటుంబానికి చెందిన మహిళ కాదని, భారతావని ఆణిముత్యమని, అన్ని కులాలకు, మతాలకు దైవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన అభినందించారు. రజక సంఘం చైర్మన్ రామ్ చందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య,అగ్గనూరు బస్వం, ఆగిర్యాల కృష్ణారెడ్డి, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు జాకారం చంద్రశేఖర్, చలివేంద్రం పల్లి రాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాంగారి రవి, మధురాపూర్ శ్రీనివాస్, ఆవుల శివ, పెంటయ్య, బోయ రామచంద్రయ్య, గడ్డం శ్రీనివాస్, బాలగంగాధర్, సింగారం సుదర్శన్, మహేందర్, సత్యనారాయణ, అంబటి రాజు, రాజు, రజక సంఘం నేతలు లింగారెడ్డిగూడెం అశోక్, శేఖర్, పెంటయ్య, తీగాపూర్ ఆంజనేయులు, చించోడు అనంతం, శేఖర్, నర్సింలు, జేఏసీ నేతలు జనార్ధన్, కరుణాకర్, రవీంద్రనాథ్, రాము, నర్సింలు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజా సమస్యల పరిష్కారానికి ఆమె పోరాట స్ఫూర్తితో కృషి చేస్తాం: సిపిఎం కుత్బుల్లాపూర్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి) :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన,వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి. సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్.... తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమి భుక్తి ఎట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ అగ్ని కణం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బి సత్యం అధ్యక్షతన షాపూర్ నగర్ శుభం హోటల్ సెంటర్లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ ఐలమ్మ చిన్నతనంలోనే తమ భూమిని పండించిన పంటను ఆక్రమించుకోవడానికి వచ్చిన విసునూరు రామచంద్రారెడ్డి గుండాలపై కమ్యూనిస్టు పార్టీ అండతో తిరగబడి తను పండించిన పంటను ఇంటికి చేర్చిన వీర వనిత ఐలమ్మ అని అలాంటి వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవడం కోసం సెప్టెంబరు 10 వీరనారి ఐలమ్మ వర్ధంతి నుండి దొరల భూస్వాముల నిజాం పరిపాలన అంతమైన, సెప్టెంబర్ 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆనాడు భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తమ ప్రాణాల్ని తృణప్రాయంగా అర్పించారని, ఆనాడు జరిగిన సాయుధ పోరాటం లో కుల మతాలకు అతీతంగా హిందువులు ముస్లింలు ప్రజలంతా ఐక్యమై ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో దొరల నిజాం రజాకార్ల సైన్యాల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ భూమిలేని పేదలకు దాదాపు 30 లక్షల ఎకరాల భూమిని ఎర్రజెండా అండతోటి పేదలకు పంచిన చరిత్ర ఎర్రజెండాదని అలాంటి ఎర్రజెండా త్యాగాన్ని కొన్ని మతోన్మాద శక్తులు ఆ రోజు జరిగిన పోరాటాన్ని ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజల తిరుగుబాటుగా వక్రీకరిస్తున్నారని అన్నారు వీరనారి అయిలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి, పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న, కే శీను, తిమ్మప్ప, భాష ఆంజనేయులు, సైదులు లక్ష్మి, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ..

బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్



**పరిగి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం హక్కులను సాధించిన వీరనారి ఐలమ్మ అని బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాత్లావత్ గట్ట్యా నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని, అణచివేతకు అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన ఆమెను ఆదర్శంగా తీసుకోని ఐలమ్మ ఆశయాల సాధన కోసం మనమందరం పని చెయ్యాలని అన్నారు, ఐలమ్మ ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, రజక సంఘం మహిళా నాయకురాలు సునీత, తెలంగాణ ఉద్యమా కారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, గొరబంజారా హక్కుల సాధన సమితి అధ్యక్షులు, వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు వీరేందర్ నాయక్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.



## తెలంగాణ అస్తిత్వాన్నీ ప్రజల్లో బలపరిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ : మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** తొలితరం తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమారాలు, తెలంగాణ అస్తిత్వాన్నీ ప్రజల్లో బలపరిచిన పోరాట యోధురాలు, చాకలి ఐలమ్మ అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముంకుద అశోక్ కుమార్, ఎంపీపీ అరవింద్ పంతులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, పరిగి మాజీ ఏయంసి చైర్మన్ సురేందర్ కుమార్, పరిగి మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహెర్ అలీ, జాక్ రవి కుమార్, ఎదిరే కృష్ణా, వారాల రవీందర్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బలాల, అబ్దుల్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేరుస్తుంది

- కాంగ్రెస్ పార్టీ యాలాల్ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి - సహకారంతో యాలాల గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి





**యాలాల్, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని ఇందిరమ్మ లబ్ధిదారులతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేర్ని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ....ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చడం జరుగుతుందని వారు అన్నారు. అందులో భాగంగానే తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో మండల కేంద్రంలో 40 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో ఒకరు చనిపోయారని 39 ఇండ్లలో 25 ఇండ్లు మొదటి విడత బేస్మెంట్లు పూర్తిచేసుకుని బిల్లులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తే రెండు మూడు విడుదల బిల్లును కూడా త్వరలోనే ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఇండ్ల నిర్మాణానికి ఎటువంటి సమస్యలు వచ్చినా నా దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చేస్తానని అన్నారు. మరో ఐదు ఇండ్లు నిర్మాణం చేసేది ఉంది అవి కూడా త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కోఆప్షన్ నెంబర్ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మైను. గ్రామ కమిటీ సహాయ కార్యదర్శి ఎం,మారుతి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శేఖర్,పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల శివాజీ నగర్ లో చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. చిట్యాల చాకలి ఐలమ్మ గారు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని, బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడుతూ.. స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్,రవి యాదవ్,గోపాల్ యాదవ్,రాములు, పర్శ రాములు, ప్రతాప్,భీమేష్, హనుమంతు, తెలంగాణ ఈశ్వర రజక సంక్షేమ సంఘం (చందానగర్ శివాజీ నగర్) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిన నీటిని తొలగించాలి

- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా నిర్వహించిన మారబోయిన రవి యాదవ్




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ అండర్ పాస్ బిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని తొలగించాలని నిరసిస్తూ బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, ముందుగా ఉదయం తారా నగర్ లోని తుల్జా భవాని ఆలయంలో రవి యాదవ్ మహిళలు పురుషులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు ఉండకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు, అనంతరం శివాజీ నగర్ లోని ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు,అక్కడినుండి లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు, అక్కడి నుండి పాపి రెడ్డి కాలనీ చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి వరకు పాదయాత్ర తో వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఎండగట్టారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు జిహెచ్ఎంసి అధికారులు స్పందించి వెంటనే మురికి నీటిని తొలగించి బాగు చయాలని బి ఆర్ఎస్ నాయకులు మారబోయిన రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు కాలనీవాసులు,శశికళ,అనిత, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించాలి

- పారిశుద్ధ్య కార్మికులకు నూతన చెత్త సేకరణ రిక్షాలు పంపిణీ
- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారు



**ఎల్బీనగర్, ప్రజాజ్యోతి ప్రతినిధి :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ సీతారామాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పారిశుధ్య సిబ్బందికి చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని చిన్న చిన్న దారుల్లో చెత్త సేకరణను సులభతరం చేయడానికి మరియు పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణలో సహాయపడటంతో పాటు, పరిశుభ్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ రిక్షాలు పంపిణీ చేయడం జరిగిందని ప్రజల ఆరోగ్యం, కాలనీల పరిశుభ్రత కోసం రోజూ కష్టపడుతున్న సిబ్బందికి ఇలాంటి సౌకర్యాలు అందించడం ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని మరియు కాలనీలో ఎప్పటికప్పుడు చెత్తకుప్పలు తొలగించాలని, కాలనీవాసులు ఇబ్బందులు పడకుండా ప్రతిరోజు కాలనీలోని రోడ్లు శుభ్రపరచుకోవాలని పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డి ఈ నీలిమ, ఎస్ ఎస్ అజీమ్ ఉద్దీన్ జవాన్ యాదయ్య, మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు పారిశుద్ధ్య ఎస్ఎఫ్ఏలు, తదితరులు ఉన్నారు.

## అత్యవసర వైద్యం కోసం 2.5 లక్షల LOC అందచేత

- లబ్ది దారునికి అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**నందిగామ, సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం మామిడిపల్లి గ్రామానికి మహమ్మద్ గౌస్ పాషా కిడ్నీల వ్యాదితో బాధపడుతూ ఎమ్మెల్సి నవీన్ రెడ్డిని ఆర్థిక సహాయం కోరగా,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా, వారి సిఫారసు ద్వారా వారికి మెరుగైన చికిత్స కోసం నిమ్మిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన రూ.2,50,000/-విలువ గల ఎల్ఓసిని లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట కాంటెస్టెడ్ ఎంపిటిసి శేరి శ్రీనివాస్ రెడ్డి,మామిడిపల్లి మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ,బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, భషీర్, సుధీర్, నర్సింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 2.50లక్షల రూపాయల ఎల్వోసీ అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల, టౌన్, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి )

జగిత్యాల పట్టణం చింతకుంట వాడకు చెందిన నక్క సుజాత కంటి సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థికంగా చికిత్స చేసుకునే స్తోమత లేకపోవడంతో స్థానిక నాయకులు మాజీ



కౌన్సిలర్ బాలే శంకర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి సుజాత విషయాన్ని తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం 2.50 లక్షల రూపాయల ఎల్వోసీ నీ సుజాత వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. %ూాజ% మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన సుజాత కుటుంబ సభ్యులు.

## జీవితం ఒక తరగతి గది ప్రతి రోజు ఒక పాఠం

### అనుభవమే ఉత్తమ గురువు తప్పిదమే గొప్ప పుస్తకం

గోలపల్లి న్యూస్, సెప్టెంబర్10, ప్రజాజ్యోతి



మనిషి జీవితం అనేది ఆగని పాఠశాల ఈ తరగతి గదికి గోడలు ఉండవు గడియారమూ ఉండదు సెలవులూ ఉండవు ప్రతి రోజు ఒక కొత్త పాఠం ప్రతి క్షణం ఒక పరీక్ష ప్రతి అనుభవం ఒక ఫలితం ఉ దయం లేచిన వెంటనే మనం ఒక కొత్తపాఠాన్నిచదవడంమొదలుపెడతాం సాయంత్రం నిద్రపోయే వరకు అనేక పాఠాలు పూర్తవుతాయి

విజయం, అపజయం రెండూ ఈ పాఠశాలలోని రెండు పాఠాలు మాత్రమే విజయం మనకు ధైర్యాన్ని నేర్పుతుంది అపజయం మనకు వినయాన్ని నేర్పుతుంది సుఖం మనకు సంతోషం పంచడం నేర్పుతుంది దుఃఖం మనకు ఓర్పు నేర్పుతుంది మనిషి తడబడిన చోట కాలమే గురువుగా నిలుస్తుంది ఆ పాఠాన్ని మరచిపోవడం అసాధ్యం జీవితంలో కలిసే ప్రతి వ్యక్తి ఒక పుస్తకం లాంటివాడు కొందరి మౌనం ఓర్పు నేర్పుతుంది కొందరి నవ్వు ఆశ నింపుతుంది కొందరి ప్రవర్తన జాగ్రత్తగా ఉండమని చెబుతుంది. ఇదే జీవనపాఠశాల గొప్పతనం


జీవితాన్ని పాఠశాలగా స్వీకరిస్తే ప్రతి అనుభవం మనలో జ్ఞానాన్ని పెంచుతుంది ప్రతి తప్పు మనకు జాగ్రత్తగా ముందుకు నడవడం నేర్పుతుంది ప్రతి రోజు ఒక కొత్త పాఠం అని అంగీకరించినప్పుడు మాత్రమే మనం జీవితం అనే పరీక్షలో ఉత్తీర్ణులం అవుతాం

అనంతుల భూమయ్య, సామాజిక విశ్లేషకుడు.

## జగిత్యాల ప్రభుత్వ ఓల్డ్ హై స్కూల్ లో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

జగిత్యాల టౌన్,సెప్టెంబర్10, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్ లో 2025 సెప్టెంబర్10 బుధవారం రోజున విద్యార్థి దత్తత కార్యక్రమం 2025 డాక్టర్ గొల్లపల్లి గణేష్ స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) ఉపాధ్యాయులు సారధ్యంలో ఓల్డ్ హై స్కూల్ లోని 30 మంది ప్రభుత్వ పాఠశాల



విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రక, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష లు బోయినిపెల్లి ఆనంద్ రావు ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ శ్రీనివాస్ విద్యా దేవి సురేందర్ మల్లికార్జున్ సంజీవరెడ్డి సావిత్రి రజిని సునీత రాజేష్ మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలి

సుల్తానాబాద్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోత్ని)

న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల మల్కాజ్ గిరి కోర్టు సీనియర్ అడ్వకేట్, మేడ్చల్ బార్ అసోసియేషన్ సభ్యుడు సురేష్ బాబు, ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు ఎండి జహీర్ అలీ లపై దాడులను ఖండిస్తూ నిరసనగా బుధవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై దాడులు ఎక్కువయ్యాయని, తమ విధులలో భాగంగా నోటీసులు ఇచ్చేందుకు వెళ్తున్న న్యాయవాదులపై ప్రత్యర్థులు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. న్యాయవాదులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మిరాజం, పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి, భూసారపు బాల కిషన్ ప్రసాద్, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, అవునూరి సత్యనారాయణ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



## అత్యవసర స్థితిలో మేము ఉన్నామని భరోసా

### కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజ్

కోరుట్ల సెప్టెంబర్10 ప్రజాజ్యోతి ప్రతినిధి

ఇజగిత్యాల జిల్లా, కోరుట్ల పట్టణానికి చెందిన పుప్పాల నాగరాజ్ అనే యువకుడు ఎంతో మందికి కుల,మత, పేద, ధనిక అనే తేడా లేకుండా అత్యవసర సమయాలలో నేనున్నా అంటూ ఎంతో మందికి ప్రాణదాతగా నిలుస్తున్నాడు. తన సొంత ఆలోచనతో కోరుట్ల సేవాదళ్ అనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి అత్యవసర సమయాల్లో ఎవ్వరికైనా రక్తం అవసరం ఉన్న తెలుసుకొని తన సొసైటీ సభ్యులకు చెప్పి స్వయంగా వెళ్లి రక్తదానలు చేపిస్తున్నారు. అందులోనే భాగంగా ఈ రోజు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మోహమ్మద్ అకిఫ్ కి గుండె సర్జరీ నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం అని డాక్టర్లు చెప్పగా వెంటనే



సమాచారం తెలుసుకున్న నాగరాజ్ తన సొసైటీ సభ్యులు కోరుట్ల కాముడు పెంట కు చెందిన ఎక్కాల్ దేవి మనోజ్ కు సమాచారం ఇవ్వగా వారు స్పందించి స్వయంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ రక్త నిధికి వెళ్లి రక్తదానం చేయండం జరిగింది.వెంటనే స్పందించి రక్తదాతను పంపించిన నాగరాజ్ రక్తం దానం చేసిన ఎక్కలదేవి మనోజ్ లను రోగి బంధుమిత్రులు కృతజ్ఞతలు తెలియచేసారు.ఇటువంటి స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఎంతో మంది ప్రాణాలను కాపడుతున్న కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు నాగరాజ్ ను మరియు సొసైటీ సభ్యులను ఎక్కలదేవి రాంచందర్ ,కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పాత్రికేయులు, యువజన సంఘాల నాయకులు తదితరులు అభినందించారు....ఖ

## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ...

### అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ -10:

తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలుస్తుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలుగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు.




స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించా లని తెలిపారు. ప్రజలు గురవుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, బి.సి., కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూమి కోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ...

- **చాకలి ఐలమ్మ వర్ధంతి కి ఘన నివాళులు..**
- **బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్..**

జమ్మికుంట, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)

దొరల పాలనకు చమర గీతం పాడి భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జమ్మికుంట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్ అన్నారు. వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం రజాకర్లపై విరోచత పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి మహిళ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహిళ అని మహిళలోకానికి చాకలి ఐలమ్మ ఒక స్ఫూర్తి అని అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించాలని ఆమె పద్ధతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆలేటి శ్రీరామ్ టిఆర్ఎస్ నియోజకవర్గం యూత్



నాయకులు జెకె కార్మిక నాయకుడు సామ్రాజ్యం ద్రావిడ కళామండలి వ్యవస్థాపకుడు రామంచ భరత్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు.

సుల్తానాబాద్, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి):

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40,వ వర్ధంతి వేడుకలు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల అధ్యక్షుడు నిటూరి. శ్రీనివాస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, నిట్టూరి శ్రీనివాస్,మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పేరును పెద్దపల్లి జిల్లాకు పెట్టాలని ఈ సందర్భంగా,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా చాకలి ఐలమ్మ 1895 లో తెలంగాలా వరంగల్ జిల్లా గుంద్రపత్తి గ్రామంలో ఆమె పుట్టారు ఆమె పేదరికం లో సాధారణ మహిళలుగా ఉన్నారు. అప్పుడు ఉన్న పెత్తందార్ల, యొక్క దౌర్జన్యానికి అక్కడున్న రైతాంగం చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అప్పట్లో వెలమ దొర ఆమె భూమిని ఆక్రమించాడు. ఐలమ్మ వెని తిరగకుండా పోరాటం చేసి తన భూమిని కాపాడుకుంటూ అక్కడున్న రైతాంగా ఆదర్శవంతరాలుగా నిలిచింది. అప్పుడు ఒక మహిళ వచ్చి పోరాటం చేయడం అంటే ఆమె ధైర్యం స్ఫూర్తి పోరాటం అని సూక్తులు ఆయుధాలుగా చేసుకొని పోరాడిన వీర వనిత వీర మహిళ చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి అణచవేత కోసం పోరాడి న యోధురాలే ఈ చాకలి ఐలమ్మ. చాకలి ఐలమ్మ1989 మరణించడం జరిగింది. ఈరోజు మనం చూసుకుంటే రజకులు వీర మహిళలుగా మా రజక కులాల్లో పుట్టడం మేము ఎంత గర్వ పడుతున్నామని



అభివృద్ధి చెంది రజకుల పైన జరుగుతున్నటువంటి దాడులేవైతే ఉ న్నాయో వాటిని ఖండించే విధంగా ఇలాంటి చాకలి ఐలమ్మ లాగా వీర మహిళలై ఒక చరిత్ర సృష్టించాలని మన రజక కులాన్ని చూస్తేనే మాట్లాడితేనే భయపడే ఒక ధైర్యాన్ని మన సోదరి సోదరీమణులకు ఉండాలని ప్రత్యర్థుడు ఎంత బలమైన వాడైనా కావచ్చు రజక అనే పదం వింటే వాడు వెన్నెల్లో వణుకు పుట్టేలాగా మన బిడ్డలు బావి భవిష్యత్తు తరాలకు ఒక చరిత్ర తిరగరాయాలని కోరారు. నిట్టూరి అంజయ్య మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్.. పట్టణ అధ్యక్షులు. నిట్టూరి రాజేశం.. మాజీ పట్టణ అధ్యక్షులు నిట్టూరి మైసయ్య.. మరియు నిట్టూరి అంజయ్య.. కొత్తకొండ శ్రీనివాస్.. నిట్టూరి దీపక్... నిట్టూరి కృష్ణ.. తోటపల్లి సంతోష్.. నిట్టూరు ఓదల్.. నిట్టూరు అశోక్,నిట్టూరు పోషాలు, నిట్టూరి గణేష్, నిట్టూరి సతీష్,నిట్టూరి శ్రీనివాస్, నిట్టూరి గణేష్,నిట్టూరి శంకర్. తోటపల్లి ప్రశాంత్.. పెద్దపల్లి రాజు,నిట్టూరు ప్రవీణ్, చాతల శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వాతంత్ర్య సమర యోధులు రాంపల్లి కిష్టయ్య సంస్మరణ సభ

మంథని, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):

శత వసంతాల స్వాతంత్ర్య సమరయోధులు రాంపెల్లి కిష్టయ్య సంస్మరణ సభను విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు కొండేల మారుతి బుధవారం ప్రకటనలో కోరారు.

బాల్య దశ నుంచే ప్రజాక్షేత్రంలో విశిష్ట సేవలందించిన రాంపెల్లి కిష్టయ్య గత 31న అమరులయ్యారని పేర్కొన్నారు. దాదాపు నాలుగు దశబ్దాల పాటు విద్యా రంగంలో నాదార్ సాబ్ సేవలందించిన ఆయన

ఉద్యోగ రీత్యా విధి నిర్వహణలో తనను సంప్రదించిన వారికీ సముచిత సలహాలు ఇచ్చి ఎంతో మందికి ఆదరణీయులైనరాని పేర్కొన్నారు. సేవలను స్మరిస్తూ మంథని విద్యార్థి యువత

గురువారం ఉదయం మంథని ఫ్రెండ్స్ క్లబ్ లో జరుగనున్న సంతాప కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కొండేల మారుతీ తన ప్రకటన లో కోరారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి::జిల్లా కలెక్టర్హసొందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి )

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్ బుధవారం బీసీ సంక్షేమ శాఖ



ఆధ్వర్యంలోహజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్హసొందీప్ కుమార్ ఝా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ పట్టణంలో బిజెపి సంబరాలు

సుల్తానాబాద్, సెప్టెంబర్10(ప్రజా జ్యోతి):

మున్సిపాలిటీలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం ఎన్డీఏ కూటమి బలపరచిన అభ్యర్థి సిపి.రాధాకృష్ణన్ ఉ పరాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ఆధ్వర్యంలో,విజయోత్సవవేడుకలు భారీ బాణాసాంచాలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, నాయకులు నల్ల మనోహర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి నల్ల మనోహర్ రెడ్డి గుర్రాల మల్లేశం మాట్లాడుతూ, ఎన్డిఏ కూటమి అభ్యర్థి సిపి.రాధాకృష్ణన్ ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి గారిపై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగిందన్నారు.సిపి రాధాకృష్ణన్ తమిళనాడు వాసి అని వారు 16ఏళ్ల వయసులోనే ఆర్ఎస్ఎస్ లో చేరీ కష్టపడి పని చేసి తెలంగాణ గవర్నర్ గా నియామకం కావడం జరిగిందన్నారు. బీజేపీ బీసీ బిడ్డను అభ్యర్థిగా నియమిస్తే కాంగ్రెస్ అగ్రవర్ణాల కుటుంబం నుంచి వచ్చిన సుదర్శన్ రెడ్డిని నియమించడం జరిగిందన్నారు. బీసీల వెంట బిజెపి ఉన్నదని ప్రజలు గుర్తించాలన్నారు. అంతేకాకుండా, కాంగ్రెస్ వైఖరి పై బీసీలకు అన్యాయం పై మొ సలి కన్నీరు కాస్తూతుందని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి విజయం సాధిస్తుందని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి సీనియర్ నాయకులు, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, నాగుల మల్యాల తిరుపతి, కందునూరి తిరుపతి, చిట్టవేణి సదయ్య, కూ కట్ల నాగరాజు, వనజ, భాగ్యలక్ష్మి, మాటూరి వెంకటస్వామి, కార్యకర్తలు, అభిమానులు, మహిళా మోర్చా నాయకురాలు, యువ మోర్చా నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, దళిత మోర్చా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంకుడు గుంతలో పడి చిన్నారి మృతి

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి సెప్టెంబర్10(ప్రజా జ్యోతి): ఇంటి ఆవరణంలో ఇంకుడు గుంతలో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధి లోని సత్యం పేట గ్రామంలో



చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి పంచాయతీ పరిధిలోని సత్యం పేట గ్రామంలో సోయం శివ – సంధ్యారాణి దంపతుల కుమార్తె మోక్ష దుర్గ( 01) ఏడాది వయసు గల చిన్నారి,ఇంటి ఆవరణంలో ఉన్న ఇంకుడు గుంత పై మూత లేకపోవడంతో మంగళవారం సాయంత్రం చిన్నారి నడుచుకుంటూ వెళ్లి ఇంకుడు గుంతలో పడిపోయింది.కుటుంబ సభ్యులు గమనించక పోవడంతో కొద్దిసేపటికి మృతి చెందింది. విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సత్యం పేటకు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులు ఓదార్చి చిన్నారి మోక్ష దుర్గ మృతికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సోయం శివ సంధ్యారాణికి మొదటి సంతానం బాబు, జన్మించగా రెండో సంతానం మోక్షదుర్గ, చిన్నారి మోక్ష దుర్గ మృతి తో సత్యంపేట లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## చాకలి ఐలమ్మ కు ఘన నివాళి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయ సాధనే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి అని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అద్యక్షులు, ఖమ్మం త్రీ టౌన్ ఏరియా



కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు.చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఖమ్మం నగరం గాంధీ చౌక్ ఏరియాలోని రజక వీధిలో జరిగింది. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి తిలక్ తో పాటు, రజక సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ తెలంగాణలో వెట్టిచాకిరి, దొరల పెత్తనంపై ధైర్యంగా పోరాడిన మొదటి మహిళల్లో చాకలి ఐలమ్మ ఒకరన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెడతామని ప్రకటించిన విషయాన్ని తిలక్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడపు నాగరాజు, రజక సంఘ నాయకులు దుగ్గి మూర్తి, ఏనుగంటి శంకర్, ధనకొండ శ్రీనివాస్, గంధం కోటేశ్వరరావు, మామిడాల శ్రీనివాస్, పిల్లుట్ల వెంకన్న, తాళ్లూరి వెంకన్న, ధనకొండ సత్యనారాయణ, మామిడాల ఉపేందర్ , 46వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు,తుపాకుల నాగేశ్వరరావు,గరిడేపల్లి రాజేష్,మహిళా నాయకులు పిల్లుట్ల సీత,మామిడాల నాగమణి,సట్టు భారతి, అలవాల ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో సర్ఫేస్ పోస్టులను భర్తీ చేయాలి : ఐఎన్టియుసి

సత్తుపల్లి సెప్టెంబర్10(ప్రజా జ్యోతి)
స్థానిక సత్తుపల్లి పట్టణంలో సింగరేణి జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ఫిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశంలో పాల్గొన్న బ్రాంచ్ సెక్రటరీ



క్రాంతి కుమార్ మాట్లాడుతూ జే.వి.ఆర్ సి.హెచ్.పి లో డిప్యూటేషన్ పై ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని, సింగరేణిలోనే అత్యధికంగా సత్తుపల్లి సి.హెచ్.పి నుండి బొగ్గు రవాణా జరుగుతున్నప్పటికీ ఉద్యోగులు డిప్యూటేషన్ పై ఉండటం వల్ల ఇన్సెంటివ్ రావడంలేదని,వెంటనే ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ ఏర్పాటు చేయాలని,సుదీర్ఘకాలంగా ఏరియాలో జనరల్ అసిస్టెంట్,ఎలక్ట్రిషన్స్ , వివిధ డిజిగ్నేషన్లో ఉన్నటువంటి సీనియర్ ఉద్యోగులకు వారి సీనియార్టీ ఆధారంగా సర్ఫేస్ పోస్ట్ లు భర్తీ చేయాలని కోరారు. కొత్తగా వచ్చిన సర్క్యులర్ ప్రకారంగా కాకుండా గతంలో ఉన్న విధంగా ఏరియాలోని సీనియార్టీ ఆధారంగా సర్ఫేస్ లో వివిధ డెసిగ్నేషన్లో ఉద్యోగులను భర్తీ చేసి ఉద్యోగుల ఆరోగ్యం మరియు సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కొత్తగూడెం నుండి సత్తుపల్లి డిప్యూటేషన్ పై చేస్తున్న ఉద్యోగుల కొరకు సింగరేణి యాజమాన్యం బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టీయూసీ నాయకులు , కార్యకర్తలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# జోహార్ కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ

## వర్ధిల్లాలి తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం
## తెలంగాణ సాయుధపోరాట నిప్పురవ్వ.. చాకలి ఐలమ్మపై ఓ కథనం..

పాలేరు, సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి): నైజాం తొత్తు,మధ్య యుగాల భూస్వామ్య వ్యవస్థ ప్రతినిధి,నరరూప రాక్షసుడైన విసునూరు దేశ్‌ముఖ్‌ను ఎదిరించిన మట్టి మనిషి చాకలి ఐలమ్మ. నీ కాళ్ళు మొక్కుత దొరా! నీ బాంచెన్ దొరా!'అన్న తెలంగాణ రైతు కూలీ బిడ్డలు,ఆ దొరలకు వ్యతిరేకంగా గుతపలు,వడిసెల, తుపాకులతో తిరగబడ్డారు. ఐలమ్మ ఆ మహత్తర తిరుగుబాటుకు స్ఫూర్తి, సంకేతం.ఆంధ్ర మహాసభ నాయకత్వంలో ఎర్రజెండా పట్టింది.పోరాడింది. పంటను,భూమిని దక్కించుకుంది. దొరలనెదిరిస్తే కష్టాలు తప్పవని,ప్రాణాలు తీస్తారని ఆమెకు తెలుసు. అయినా,లొంగి బతకడం కన్నా,పోరాడి మరణించటమే మేలనుకుంది. పరమ దుర్మార్గుడు రామచంద్రారెడ్డి.40 వేల ఎకరాల ఆసామి,60 గ్రామాలకు అధిపతి. నైజాంకు నమ్మినబంటు. ఇతని కొడుకు బాబుదొర (జగన్‌మోహన్ రెడ్డి) దుర్మార్గాలకు,ఆగడాలకు పెట్టింది పేరు.చాకలి, మంగలి,చేతివృత్తుల వారు,రైతులు,కూలీలు వీరి పీడనలో పీల్చి పిప్పి చేయబడ్డారు.ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదు.నైజాం రాజు,రజాకార్ల నాయకుడు ఖాశీం రిజ్వీ, భూస్వాముల, దేశ్‌ముఖ్‌ల అధికారాలకు, దుర్మార్గాలకు, అత్యాచారాలకు అంతేలేదు.ప్రజల నుంచి కొల్లగొట్టిన సంపదతో భోగలాలస జీవితాలు గడిపేవారు.ఈ పూర్వ రంగంలో పీడించబడిన ఆ మట్టి మనుషుల జీవితాలకు ఆనాడు సంఘం (ఆంధ్ర మహాసభ) ఎర్రజెండా ఆశాకిరణంగా ముందుకొచ్చింది. ఐలమ్మకు స్వంత భూమి లేదు. మల్లంపల్లి భూస్వామి కొండల్‌రావు దగ్గర నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుంది.కుల వృత్తిమీద వచ్చే మాన్యం గింజలతో పాటు,కౌలు వ్యవసాయం మీద వచ్చే ఆదాయం ఐలమ్మ కుటుంబానికి ఆసరాగా ఉండేది.సంఘం నాయకులు చెప్పే విషయాలన్నీ ఐలమ్మ జాగ్రత్తగా వినేది.గ్రామంలో జరుగుతున్న విషయాలన్నీ అర్థం చేసుకునేది. పాలకుర్తిలో సంఘం కార్యక్రమాలకు ఐలమ్మ ఇల్లే కేంద్రమైంది.భువనగిరిలో జరిగిన ఆంధ్ర మహాసభకు ఐలమ్మ తన కుటుంబ సభ్యులతో పాటు వెళ్లి పాల్గొన్నది.మహాసభ ఐలమ్మలో చైతన్యాన్ని రగిలించింది.ఇంత కాలం తమకు ఎదురు లేకుండా విర్రవీగుతున్న దేశ్‌ముఖ్, భూస్వామ్య దోపిడీగాళ్ళకు సంఘం పేరుతో పేదలు సంఘటితం కావడం, ఎదురు తిరగటం వారిలో కలవరం లేపాయి. సంఘాన్ని,విచ్ఛిన్నం చేయాలని దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి తన ప్రయత్నాలు ప్రారంభించాడు.తన కింద వందమందికి పైగా ప్రయివేటు సైన్యాన్ని, గూండాలను పోగేసుకున్నాడు.యీ గూండాల దాడులను ప్రతిఘటించడం కోసం



గ్రామాలలో పేదలు ఆంధ్ర మహాసభ శాఖలు ఏర్పాటు చేసుకోవడం ప్రారంభించారు. పోలీస్ పటేల్ దాడి పాలకుర్తిలో వీరపనేని శేషగిరిరావు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డికి నమ్మినబంటు.ఈయన పోలీస్ పటేల్. ఎప్పటికప్పుడు పాలకుర్తి విషయాలన్నీ దేశ్‌ముఖ్‌కు చేరవేస్తూ,సంఘం బలపడకుండా ప్రయత్నాలు ప్రారంభించాడు.దేశ్‌ముఖ్ తన పొలంలో ఐలమ్మ కుటుంబం అంతా వచ్చి పని చేయాలని మనుషులను పంపించాడు.ఐలమ్మ వ్యతిరేకించింది.ఐలమ్మ తన మాట వినడం లేదని, కమ్యూనిస్టులకు,సంఘం కార్యకర్తలకు తన ఇంట్లో ఆశ్రయం కల్పిస్తున్నదని, సంఘాన్ని నామ రూపాలు లేకుండా చేయమని దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి ఆజ్ఞాపించాడు.ఐలమ్మ ఇంటిపైకి శేషగిరిరావు తన గూండాలను పంపించాడు. ఐలమ్మ ప్రతిఘటించింది. గూండాలు ఇంటిని లూటీచేసి భీభత్సం సృష్టించారు.సజ్జలు, జొన్నలు,యింట్లో సామాగ్రి అంతా ఎత్తుకెళ్ళారు. నిరుపేద అయిన ఐలమ్మ లొంగిపోలేదు.సంఘం అండతో మరింత పట్టుదల, కసితో దొరకు ఎదురు నిలబడింది. పోలీసుల చిత్రహింసలు పాలకుర్తిలో శివరాత్రి ఘనంగా జరుగుతుంది. ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సవాలకు వస్తుంటారు. ఉత్సవాలలో సభ జరపాలని సంఘం నాయకులు నిర్ణయించారు. ఎట్టి పరిస్థితులలోనూ సభ జరగనీయవద్దని, అడ్డుకోవాలని,వచ్చిన నాయకులపై దాడి చేయాలని,అవసరమైతే హత్య చేయాలని దేశ్‌ముఖ్ తన గూండాలను పాలకుర్తికి పంపించాడు. ఐలమ్మ ఇంటి ముందు సభ జరుగుతున్నది.దేశ్‌ముఖ్ గూండాలు గొంగళ్ళు కప్పుకొని వాటి మాటున గొడ్డళ్ళు,కత్తులు పట్టుకొని సభకు వచ్చారు.యీ ప్రమాదాన్ని పసిగట్టిన ఐలమ్మ భర్త నర్సయ్య, కొడుకులు సోమయ్య, లచ్చయ్యలు వెళ్ళి గూండాలను అడ్డుకున్నారు. జనం గూండాలను తరిమికొట్టారు. గూండాలలో ఒకతనికి దెబ్బలు బాగా తగిలాయి. రెచ్చిపోయిన దేశ్‌ముఖ్ పోలీసులతో ఐలమ్మ భర్త, ఇద్దరు కొడుకులతో పాటు, గ్రామంలోని సంఘం కార్యకర్తలందరిపైన హత్యాయత్నం కేసులు బనాయించాడు.పోలీసుల చిత్రహింసలకు,కొట్టిన దెబ్బలకు ఐలమ్మ భర్త నర్సయ్య చెయ్యి పడిపోయింది.ఇద్దరు కొడుకులు పోలీసుల దెబ్బలకు, తల్లడిల్లిపోయారు.దీర్ఘకాలం ఐలమ్మ కుటుంబం అంతా కోర్టుల చుట్టూ తిరిగింది.భూమి కోసం,దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి దృష్టి మొత్తం ఐలమ్మ కుటుంబంపై పడింది. పోలీసుల చిత్రహింసలకు, కేసులకు కూడా ఐలమ్మ లొంగకపోవడంతో మరింత రెచ్చిపోయాడు.ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని కాజేయాలని రామచంద్రారెడ్డి ప్లాన్ వేశాడు.గత ఇరవై ఏండ్లుగా ఐలమ్మ సాగుచేస్తున్న మల్లంపల్లి భూస్వామి కొండల్‌రావు భూమిని తనకు కౌలుకు యిచ్చినట్లు కొండల్‌రావుతో కాగితం,వ్రాయించుకున్నాడు.యీ దెబ్బతో ఐలమ్మ తన చేతుల్లోకి వస్తుందని దేశ్‌ముఖ్ భావించాడు. అప్పటికే భూమిలో ఐలమ్మ సాగు చేసుకున్న పంట వుంది.ఆ పంటను కాజేయాలని కుట్ర చేసాడు. ఐలమ్మ బెదరలేదు. రెవెన్యూ,పోలీసు అధికారులందర్నీ కలిసింది. తన గోడునంతా చెప్పుకున్నది.అరవై ఊళ్ళ ఆసామి,నైజాం నమ్మిన బంటు రామచంద్రారెడ్డి కావడంతో,ఏ ఒక్క అధికారీ ఐలమ్మ పక్షాన నిలబడలేదు.పంటను కోసుకొని రావాలని దేశ్‌ముఖ్ తన గూండాలను ఐలమ్మ పొలం పైకి పంపించాడు. పండిన ధాన్యాన్ని దేశ్‌ముఖ్ అపహరించకుండా ఐలమ్మ ఇంటికి చేర్చాలని సంఘం ఆదేశించింది.భీమిరెడ్డి నర్సింహారెడ్డి,కట్కూరి రామచంద్రారెడ్డి,చకిలం యాదగిరిరావు,ధర్మ భిక్షం తదితర కార్యకర్తలు పాలకుర్తికి చేరుకొని, ఐలమ్మ పొలంలోకి దిగారు. ఐలమ్మ సంఘం నాయకులతో కలిసి దేశ్‌ముఖ్ గూండాలను ఎదుర్కొన్నది.నాలుగు వందల మంది దేశ్‌ముఖ్ గూండాలను సంఘం కార్యకర్తలు తరిమికొట్టారు. బిత్తరపోయిన గూండాలు పారిపోయారు.ఈ భూమి నాది.పండించిన పంట నాది.తీసుకెళ్ళడానికి దొరెవ్వడు?నా ప్రాణం పోయాకే యీ పంట,భూమి దక్కించుకోండి అంటూ ఐలమ్మ మాటలను తూటాలుగా పేల్చింది. సంఘం నాయకులు పండించిన ధాన్యాన్ని, మోపులు కట్టి,కొట్టి ఐలమ్మ ఇంటికి చేర్చారు. రామచంద్రారెడ్డి ఆగ్రహంతో ఊగిపోయాడు.జరిగిన పరిణామాలను జీర్ణించుకోలేకపోయాడు. పోలీసులను పురమాయించాడు. ధాన్యాన్ని నా ఇంటికి తేండి.సంఘం నాయకులను చావగొట్టండి అని హుకుం జారీచేశాడు. తన పొలంపై దాడిచేసి కమ్యూనిస్టులు ధాన్యాన్ని దొంగతనంగా తీసుకెళ్ళారని పోలీసులతో కుమ్మక్కై కేసు బనాయించాడు.సంఘం నాయకులు భీమిరెడ్డి నర్సింహారెడ్డి తదితరులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు.మూత్రం తాగించారు.తల్లిని వంట పొయ్యిలో పెట్టారు. ఆసనాల్లో కారం చల్లారు. యీ చిత్రహింసల్ని, తప్పుడు కేసుల్ని ఆంధ్ర మహాసభ తీవ్రంగా ఖండించింది. ఐలమ్మ భూ పోరాటం మొత్తం తెలంగాణ నైజాం సంస్థానంలో భూ,పోరాటాలకు ఊపునిచ్చింది.పోరాటాలు విస్తృతమయ్యాయి. అజ్ఞాతంలో ఉన్న నాయకులకు అన్నం పెట్టేందుకు ఐలమ్మ పడరాని పాట్లు పడ్డది. గంపల్లో తీసుకెళితే పోలీసులు పట్టుకుంటారని చాకలి బట్టల మూటల్లో అన్నం తీసుకెళ్ళి కమ్యూనిస్టు దళాలకు పెట్టింది.సాహసం,ధైర్యం ఐలమ్మ ఊపిరి.ఐలమ్మ భూ వివాదంలో ఓటమి పాలైన దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి పాలకుర్తిపై అనేకసార్లు దాడులు,జరిపించాడు. బాబు దొర పోలీసులతో ఐలమ్మ ఇంటికొచ్చి కమ్యూనిస్టులకు ఎందుకు సాయం చేస్తున్నావు,అని ప్రశ్నించాడు.ఐలమ్మ బెదరలేదు.రోకలి బండను అందుకున్నది.బాబు దొర తోక ముడిచాడు. రజాకార్ల దాడులు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతంగా జరుగుతున్నయీ కాలంలోనే ఐలమ్మ ఇంటి మీద రజాకార్లు,దేశ్‌ముఖ్ గూండాలు దాడి చేశారు. ఇంటికి నిప్పు పెట్టారు. గాబులు,కుండలు,కాగులు పగులగొట్టారు.ధాన్యాన్ని దోచుకున్నారు.ఐలమ్మ కుటుంబ సభ్యులపై దాడి చేశారు.ఐలమ్మ బిడ్డ సోమనర్సమ్మ దుర్మార్గులకు దొరికింది.రజాకార్లు సోమ నర్సమ్మను ఆగం చేశారు.ఈ పోరాటంలో ఐలమ్మ కుటుంబం చెల్లాచెదురైంది.అష్ట కష్టాలు పడ్డది.అయినా ఐలమ్మ ధైర్యంగానే,నిలబడ్డది.ఐలమ్మ ఇంటిపై రజాకార్ల దాడి అనంతరం పాలకుర్తి ప్రజలు ఆగ్రహంతో పోలీస్ పటేల్ శేషగిరిరావు ఇంటిపై దాడి చేసి కూల్చివేశారు. భూస్వామి వీరారెడ్డి ఇంటిని ధ్వంసం చేశారు.ఆంధ్ర మహాసభ ఈ ఘటనల్లో కీలకపాత్ర వహించింది. ప్రజలు నూతనోత్తేజంతో విసునూరు,కడవెండి గడీలపై దాడి చేశారు. కడవెండిలో ప్రజలపై విస్నూరు దొర గూండాలు, నైజాం రజాకార్లు జరిపిన కాల్పుల్లో 1946 జూలై 4న దొడ్డి కొమరయ్య ప్రాణాలు కోల్పోయి అమరుడైనాడు. ఐలమ్మ భూమి కోసం, నమ్మిన ఆశయం కోసం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో పోరాడింది. ఎన్ని కష్టాలు వచ్చినా చలించలేదు.ఎర్ర జెండాను ఎత్తుకున్నది.1985 సెప్టెంబర్ 10న పాలకుర్తిలో తన మనుమరాలి ఇంట్లో మరణించింది.

## మునగ సాగుతో రైతులకు లాభాలు

టేకులపల్లి,సెప్టెంబర్10, ప్రజాజ్యోతి: తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేందుకు రైతులు మునగ సాగుపై దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ



అధికారి – వేల్పుల బాబురావు సూచించారు.టేకులపల్లి మండలంలోని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల బాబురావు, డిపిడి, జి. సరిత లు బుధవారం లకావత్ భీముడు దేశ క్షేత్రంలోని మునగ పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునగ పంట సాగు చేయడం వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందచ్చని వారు అన్నారు. ములక్కాయలు,మునగ ఆకు మార్కెట్లో మంచి ధర పలుకుతుండడం వల్ల రైతులకు అధిక లాభం వస్తున్నాయని వారు తెలిపారు. మునక్కాయ గింజలు కూడా మార్కెట్లో గిట్టుబాటు ధరలు పలుకుతున్నాయి అని వారు తెలిపారు.శంభూనిగూడెం గ్రామంలోని రామిశెట్టి



భాస్కర్ రైతు పొలంలో నానో యూరియాను డ్రోన్ సహాయంతో పిచికారి చేసే విధానాన్ని పరిశీలించారు. నానో యూరియా, పురుగుమందు డ్రోన్ తో పిచికారి చేయడం వల్ల కూలీల ఖర్చు తగ్గుతుంది. నానో ఏరియా తుంపర్లు సమంగా పంటపై డ్రోన్పిచికారి చేస్తుంది. ఎకరానికి 300 రూపాయల ఖర్చుతో మందు పిచికారి చేయవచ్చు. ఈ కార్యక్రమంలో ఎంఎఓ అన్నపూర్ణ, ఏఈఓ లు శ్రావణి, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## పినపాక అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### గోడిశాల రామనాథం

పినపాక, సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం బయ్యారం క్రాస్ రోడ్డు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి




పినపాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తోందని తెలిపారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి మరియు సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి, సుమారు 125 కోట్లు నిధులు మంజూరు చేయించారని ఆయన చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా 4500 ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు కేటాయించడం జరిగిందని, గిరిజన గ్రామాల్లో మట్టి రోడ్ల సమస్యను తొలగించడానికి సిసి రోడ్లు, బీటీ రోడ్లు ఏర్పాటు చేయడం ఆయన కృషిలో భాగమని వివరించారు. విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ కొత్త పాఠశాల భవనాలు నిర్మించడం, పాత పాఠశాలలకు మరమ్మత్తులు చేయించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం అవుతోందని రామనాథం గారు అన్నారు. “కార్యకర్తలు అన్న అంటే , మీకు నేనున్నానంటూ ఎప్పుడూ భరోసా ఇస్తూ, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ప్రతి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ పథకాలు అందేలా చేసే నాయకుడని మా ఎమ్మెల్యే ప్రత్యేకత” అని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ముందే భయాందోళనలకు గురవుతున్నారని మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం విమర్శించారు. ఈ కార్యక్రమంలో మదర్ సాహెబ్, కొండేరు సంపత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## 3 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు

### ఎమ్మెల్యే కూనంనేనికి అభినందనలు తెలిపిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

కొత్తగూడెం సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి): కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి గత 50 సంవత్సరల అవుతాందని గత ప్రభుత్వాలను అనేక రకాలుగా వినతలు అందించిన విద్యార్థులతో కలెక్టరేట్లు ముందు ఆందోళన నిర్వహించిన గత పాలకులు విద్యారంగాన్ని విస్మరించారని ప్రభుత్వ విద్యారంగాన్ని నీరుగార్చారని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కమ్యూనిస్టు పార్టీ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ప్రాంత అభివృద్ధికై విద్యారంగ సమస్యల విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతున్న కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావుకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి పక్షాన అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులు విద్యను అభ్యసించడానికి అధిక సంఖ్యలో ప్రభుత్వ కళాశాలలో చదువుకోటానికి 3 కోట్ల రూపాయలు వెచ్చించి విద్యను కాపాడేందుకు కృషిచేసారాని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. ఈ



సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవన నిర్మాణాలకు నిధులు కేటాయించేల చొరవ చూపటం సంతోషకరమని భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కూడా కృషి చేస్తారని ఆకాంక్షిస్తూ నమ్మని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ వినయ్ నాయకులు కళ్యాణ్ మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

### భూమి, భుక్తి, తెలంగాణ విముక్తికోసం ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుందాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

కొత్తగూడెం సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి): దొరల పెత్తనానికి ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటాలు నేటి తరానికి ప్రేరణ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక శేషగిరిభవన్లో బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు



లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భక్తి కోసం, తెలంగాణ విముక్తికోసం చాకలి ఐలమ్మ అలుపెరగని పోరాటాలు చేసిందని, ఆనాటి భూసామ్య వ్యవస్థ, కట్టుబాట్లు, సామాజిక పరిస్థితులపై స్పందించిన ఆమె పెత్తందారి వ్యవస్థపై పోరాటానికి నాందిపలికి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అగ్ర కులాలు, పెత్తందారుల పెత్తనానికి ఎదురునిలిచి పోరాడిన ధీరశాలి ఐలమ్మ అని, నమ్మిన సిద్ధాంతం కోసం తన అఖరి శ్వాస వరకు పోరాటం చేసిందని గుర్తు చేశారు. వెనుకబడిన సమాజానికి వెలుగురేఖ, చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కె రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, నేరెళ్ల రమేష్, ఎస్ విజయలక్ష్మి, నాయకులు శాపావట్ రవి, ఎస్ కె ఖయూమ్, కె రామకృష్ణ, బాజాజు రవి, వినయ్, సోమయ్య, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను ఇల్లందులోనే కొనసాగించాలి



ఇల్లందు, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి: కాలయాపన చేయకుండా జెకె5 ఓసి పొదగింపు ప్రాజెక్ట్ ను త్వరితగతిన ప్రారంభించాలని, కార్మికులను ఇల్లందులోనే కొనసాగించాలని టిబిజికెఎస్ ఇల్లందు ఉపాధ్యక్షుడు యండి. జాఫర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జేకే ఓపెన్ కాస్ట్ లో పనిచేస్తూ సంస్థకు లాభాలలో తెచ్చిపెట్టడంలో ముందు నిలబడ్డ కార్మికులను బదిలీలు, డిప్యూటేషన్ల పేరుమీద భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందన్నారు. జెకె ఓసిలో లాభాలే కాక , ఉత్పాదకత, రక్షణలో కూడా ఎన్నో అవార్డులు సాధించడానికి జెకె ఓసి కార్మికుల పాత్ర మరువలేనిదన్నారు. పాత యంత్రాలతో ప్రమాదకరమైన పనిప్రదేశాలలో కూడా నైపుణ్యంతో ఆపరేట్ చేస్తూ కార్మికులు పనిచేసి జెకె ఓసి పేరు నిలబెట్టారని, ప్రస్తుతానికి గని మూసి వేస్తున్నామని కార్మికులను ఇష్టానుసారంగా బదిలీ చేయడం దురదృష్టమని పేర్కొన్నారు. జెకె ఓసిలో కేవల 30 మంది ఆపరేటర్లు ఉన్నారని, వారి కుటుంబ పరిస్థితి, పిల్లల చదువులను దృష్టిలో ఉంచుకొని బదిలీలను ఈ రీజియన్ లోనే చేయాలని కోరారు. గతంలో కార్మికులను బదిలీ కానివ్వమని కొత్తగా వచ్చే ఓసిలో అందరినీ సర్దుబాటు చేస్తామని చెప్పిన యూనియన్ నాయకులు ఇప్పుడు ఎవరు నోరు మెదపకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇల్లందు నుంచి కార్మికులంతా ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్ళాక ఈ నాయకులు ఎవరికోసం పనిచేస్తారో ఆలోచించుకోవాలని సూచించారు.

## నేపాల్‌లో చిక్కుకున్న భారత పర్యాటకులు

### పర్యాటకులను కూడా వదలని ఆందోళనకారులు

ఖాట్మండ్,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి): నేపాల్‌లో జెన్-జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేటు- ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్ పైనా వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తోన్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ తనకు సహాయం చేయాలంటూ భారత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దానికి సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఉపాసన గిల్ వాలీబాల్ లీగ్ కోసం నేపాల్



వచ్చారు. నిరసనలతో పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్దపెద్ద కర్రలతో నా వెనకే దూసుకొచ్చారని గిల్ వాపోయారు. వారినుంచి ఎలాగోలా ప్రాణాలు కాపాడుకున్న ఆమె.. సహాయం కోసం భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవని, రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తున్నాయని వెల్లడించారు. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ తగలబెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు- చాలామంది సహాయం కోసం ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇక ఇప్పటికే నేపాల్ లో ఉన్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వారంతా తమ పర్యటనను అర్ధంతరంగా ముగించుకొన్నారు. ఇదిలాఉంటే.. చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని అధ్యక్షుడు, ఆర్మీ నిరసనకారులను కోరింది. ప్రస్తుతం అక్కడ ఆర్మీ కర్ఫ్యూ ప్రకటించింది. నేపాల్ వెంబడి ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో భారత్ భద్రతను కట్టుదిట్టం చేసింది.

## నేపాల్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు

# కసరత్తు



మొదటిపేజీ తరువాయి..

జరిపారు. కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షాను తొలుత పరిగణనలోకి తీసుకున్నప్పటికీ ఆయన నుంచి స్పందన రాలేదని తెలిసింది. దీంతో మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపు 'జెన్-జెడ్' ప్రతినిధులు మొగ్గుచూపినట్లు- నేపాల్ మీడియా వెల్లడించింది. బాధ్యతలు స్వీకరించేందుకు కర్కీ సిద్ధమైతే.. తొలుత ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్‌తో భేటీ- కావాల్సి ఉంటు-ంది. ఆ తర్వాత అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్ ఆమోదం పొందాల్సి ఉంటు-ందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సుశీలా కర్కీ (72)కి నేపాల్ చరిత్రలో ప్రముఖ స్థానం ఉంది. తొలుత ఉపాధ్యాయురాలిగా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత న్యాయవ్యవస్థలో అడుగుపెట్టారు. నిర్భయంగా, సమర్థంగా విధులు నిర్వర్తిస్తూ అవినీతి మరకలేని వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారు. 2009లో సుప్రీంకోర్టులో అడుగుపెట్టి.. శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2016లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత రాజ్యాంగ మండలి సిఫార్సు మేరకు చీఫ్ జస్టిస్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టి.. నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టించారు. నేపాల్‌లో గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఆందోళనల్లో ఇప్పటివరకు ముగ్గురు పోలీసులు సహా 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు- అధికారులు వెల్లడించారు. మరో 633 మంది గాయాలపాలైనట్లు- తెలిపారు. ఆందోళనల్లో గాయపడిన నేపాలీ కాంగ్రెస్ చీఫ్, మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా, ఆయన భార్య, విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్‌బాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వీరు కోలుకుంటు-న్నట్లు- తెలిసింది. హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు- మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. జెన్-జెడ్ ఉద్యమానికి తలొగ్గి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి రాజీనామా చేశాక, 24 గంటలు గడుస్తున్నా ఓలి ఆచూకీ మాత్రం ఇప్పటి వరకు లభించలేదు. ఆయనను లక్ష్యంగా చేసుకుని నిరసనకారులు ఏమైనా దాడి చేశారా, లేదంటే దుబాయ్‌కి పారిపోయారా? అన్నది ఇంకా తెలియలేదు. దీనిపై సైన్యం కూడా స్పష్టత ఇవ్వలేదు. ఓలి సమాచారం తమకు కూడా తెలియదని సైన్యం వెల్లడించింది. దీంతో ఆయన ఎక్కడ ఉన్నారన్న దానిపై సందిగ్ధం నెలకొంది. క్షేమంగానే ఉన్నారా? లేదంటే దుబాయ్ వెళ్లిపోయారా అన్న చర్చ నడుస్తోంది. అయితే ఓలి రాజీనామా చేశాక అజ్ఞాతంలోకి వెళ్లారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే భద్రతా కారణాల దృష్ట్యా నేపాల్ సైన్యం ఓలిని తన ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చిందని ఖాట్మండు నుంచి నివేదికలు అందాయి. కానీ ఆయన ఎక్కడున్నారన్న విషయం మాత్రం వెల్లడించలేదు. అయితే ఓలి మయన్మార్ రాజధాని నేపిడాకు పారిపోయినట్లు మరిన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ పుకార్లేనని సైన్యం కొట్టిపారేస్తోంది. సైన్యం ఇంకా అధికారింగా నిర్ధారించలేదు. కేపీ శర్మ ఓలి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం రణరంగంగా మారింది. సోమ, మంగళవారాల్లో జరిగిన విధ్వంసానికి నేపాల్ రాజధాని ఖాట్మండు అతలాకుతలం అయిపోయింది. ప్రభుత్వ భవనాలు, కార్లు, ఆస్తులను నిరసనకారులు ధ్వంసం చేశారు. ఇక మాజీ ప్రధాని ఇంటికి నిప్పుపెట్టడంతో మాజీ ప్రధాని ఝలనాథ్ ఖనాల్ భార్య రాజ్యలక్ష్మీ చిత్రాకార్ సజీవ దహనం అయ్యారు. ఇక మంత్రులనైతే పరిగెత్తించి కొట్టారు. ఇక పరిస్థితులు చేదాటిపోవడంతో కేపీ శర్మ ఓలి(73) ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం సైన్యం పరిపాలనను అదుపులోకి తీసుకుంది. కర్ఫ్యూ సెప్టెంబర్ 11, సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటుందని సైన్యం వెల్లడించింది. ఇక దోపిడీ, అల్లర్లకు పాల్పడుతున్న 26 మందిని అరెస్ట్ చేసినట్లు- సైన్యం ప్రకటించింది. నిరసనల పేరుతో నేర కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. కొందరు లైంగిక దాడులకు కూడా పాల్పడుతున్నారని వివరించింది. దయచేసి పౌరులంతా సహకరించాలని సైన్యం ఒక ప్రకటనలో కోరింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ

మొదటిపేజీ తరువాయి..

కార్యదర్శి ఉత్తర్వులు(జివో నెం.185) జారీచేసింది. మంగళవారం ఉద్యోగ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో సమావేశమయ్యారు. వెంటనే సాధారణ పరిపాలన శా(జిఎడి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్హర్ మహేష్ దత్ ఎక్కా కు చీఫ్ సెక్రెటరీ వారితో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని నిర్దేశిరచారు. బుధవారం మధ్యాహ్నం పర్మనెంట్ మెంబర్స్‌గా తొమ్మిది ఉద్యోగ సంఘాలు, రోటేషన్ ప్రాతిపదికన ఆరు ఉద్యోగ సంఘాలుల మొత్తం 15 ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. పర్మనెంట్ మెంబర్స్‌గా తెలంగాణ నాన్ గజి-టె-డ్ ఆఫీసర్స్ యూనియన్(టిఎన్జీవో సెంట్రల్ యూనియన్), తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సెంట్రల్ అసోసియేషన్), డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రెటేరియేట్ అసోసియేషన్(టిజిఎస్ఎ), ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టిచర్స్ యూనియన్(పిఆర్‌టియు టిఎస్), స్టేట్ టీ-చర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్(ఎస్టీయూ టిఎస్), తెలంగాణ రెవెన్యూ ఎంఎ÷-లాయిస్ సర్వీస్ అసోసియేషన్(-టె-సా), తెలంగాణ క్లాస్ ఫోర్ ఎంఎ÷-లాయిస్ సెంట్రల్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ యునై-టె-డ్ టీ-చర్స్ ఫెడరేషన్(టిఎస్ యూటిఎఫ్), తెలంగాణ రాష్ట్ర టీ-చర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) ఉన్నాయి. రోటేషన్ ప్రాతిపదికన ఆరు ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తించింది. వాటిలో తెలంగాణ సెక్రెటేరియేట్ ఆఫీసర్స్ అసోసియేషన్(టిజిఎస్ఓఎ), డిప్యూటీ- కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టిజిటిఎ), తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియుఎస్), స్కూల్ టీ-చర్స్ ఫెడరేషన్(ఎస్టీఎఫ్), గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉన్నాయి. ఉద్యోగసంఘాల గుర్తింపునిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగసంఘాల జేఎసి చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలతో దశాబ్దాలుగా గుర్తింపును పొందిన ఉద్యోగ సంఘాలను 2014 వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఉద్యోగసంఘాల గుర్తింపును రద్దు చేశారు. ప్రజల ఆధరణతో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం తిరిగి ఉద్యోగ సంఘాలకు గుర్తింపును ఇవ్వడం పట్ల ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు-విక్రమార్క, మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తావిస్తూ.. ప్రజా ప్రాముఖ్యత లేదా ఏ విధంగానైనా ప్రజల్ని ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరే హక్కును నిర్వచించింది. 'మన రాజ్యాంగం పట్ల మేమే గర్విస్తున్నాము' అని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మన పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో చూడండి, నేపాల్ పరిస్థితిని చూశామని సీజేఐ అన్నారు. నేపాల్‌లో జెన్ జెడ్ యువత చేస్తు హింసాత్మక ఆందోళనల్ని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బంగ్లాదేశ్ కూడా ఇలాంటివే జరిగాయని జస్టిస్ విక్రమ్ నాథ్ జోక్యం చేసుకున్నారు. గతేడాది బంగ్లాదేశ్‌లో హింసాత్మక అల్లర్ల కారణంగా, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. ఒక నెలకు పైగా బిల్లులను రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్లను సమర్థిస్తూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించిన తర్వాత సుప్రీంకోర్టు నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుల్లో 90 శాతం ఒక నెలలోపే గవర్నర్లు క్లియర్ చేస్తారని తుషార్ మెహతా కోర్టుకు వెల్లడించారు. 1970 నుంచి 2025 వరకు 20 బిల్లులు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయని కోర్టుకు తెలియజేశారు. అయితే, ఈ గణాంకాలను తాము పట్టించుకోమని న్యాయమూర్తులు అన్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 7 బిల్లులను రిజర్వ్ చేయడంతో డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశిరచడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు.

## రక్షణశాఖ భూములు బదిలీ చేయండి

మొదటిపేజీ తరువాయి..

రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ




శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

## ఉపరితల ఆవర్తనం ప్రభావం

మొదటిపేజీ తరువాయి..

కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశముందన్నారు. దీంతో పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. జోగులాంబ జిల్లాలో ఇవాళ సాయంత్రం పిడుగుపాటు-కు ముగ్గురు కూలీలు మృతి చెందారు.



బుధవారం సాయంత్రం సికింద్రాబాద్, బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాటీ-÷-న, ప్యారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతంలో వర్షం కురిసింది. ఉదయం నుంచి ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొన్న నగరవాసులు ఒక్కసారిగా కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. భారీ వర్షంతో రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## దాడికి గురవుతున్న ప్రజాస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..

ఓటు- హక్కును కల్పించడంలో ఇసి విఫలమైంది. ఇది ఏ రాష్ట్రంలోనైనా జరగ వచ్చన్నారు. ఎన్నికల




సంఘం ఒక రాజ్యాంగ సంస్థ . తటస్థంగా వ్యవహరిస్తూ ప్రజల ఓటు- హక్కుకు హామీ ఇవ్వాలి. కానీ స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించడంలో ఇసి విఫలమైందని అన్నారు. భారతదేశం తీవ్రమైన ముప్పులను ఎదుర్కొంటోందని అన్నారు. మితవాద శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్ ఒక నియంతృత్వ శక్తి. బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ రాజకీయ విభాగం తప్ప మరొకటి కదు. వారు భారతదేశాన్ని నియంతృత్వ రాజ్యంగా, మతపరమైన దేశంగా మార్చేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారని అన్నారు. ఒకేదేశం ఒకే ఎన్నికను తీవ్రంగా విమర్శిస్తూ.. అది ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతమని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ భారతదేశాన్ని భిన్న రూపాల, భిన్న సాంస్కృతిక, బహుభాషా దేశంగా గుర్తించడం లేదు. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు భారతదేశాన్ని ఏకరూప దేశంగా మార్చాలని కోరుకుంటు-న్నాయి. భారతదేశ ప్రజాస్వామ్య నిర్మాణాలను కూల్చివేయాలని కోరుకుంటున్నాయి. మోడీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ముప్పులో ఉన్నాయి. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను ఓడించేందుకు అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని అన్నారు. వామపక్షాల ఐక్యత కోసం కృషి చేయాలని, వామపక్ష పార్టీలు ఐక్యమై కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. మితవాద, ఫాసిస్ట్ శక్తుల నుండి పెద్ద సవాళ్లను ఎదుర్కొంటు-న్నామని, వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. మనం ఆదర్శంగా నివాలని, కమ్యూనిస్ట్ విలువలు మరియు నైతికతను బలోపేతం చేయాలని అన్నారు.

## సర్వేపల్లి స్ఫూర్తిని కొనసాగించండి

### రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలిపిన జైరామ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి): దేశ 15వ ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ చైర్మన్‌గానూ ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్‌కు కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఉపరాష్ట్రపతి నిష్పక్షపాతంగా వ్యవహరించడం ముఖ్యమని పేర్కొంటూ.. మొట్టమొదటి ఉపరాష్ట్రపతి మరియు రాజ్యసభ చైర్మన్ అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పిన మాటలను ఈ సందర్భంగా ఉదహరించారు. 'ప్రభుత్వ విధానాలను నిష్పాక్షికంగా, స్వేచ్ఛగా మరియు స్పష్టంగా విమర్శించడానికి ప్రతిపక్షాలను అనుమతించకపోతే ఆ ప్రజాస్వామ్యం నిరంకుశత్వంగా దిగజారిపోయే అవకాశం ఉంది' అని పేర్కొన్నారు. 1952 మే16న రాజ్యసభ ప్రారంభం రోజున, ప్రముఖ విద్యావేత్త, తత్వవేత్త, రచయిత, దౌత్యవేత్త ఈవిధంగా అన్నారు. 'నేను ఏ పార్టీకి చెందిన వాడిని కాదు. అంటే ఈ సభలోని ప్రతి పార్టీకి చెందినవాడిని. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అత్యున్నత విలువలను, సాంప్రదాయాలను నిలబెట్టడం, ప్రతి పార్టీ పట్ల న్యాయంగా, నిష్పాక్షికంగా వ్యవహరించడం, ఎవరిపట్లా ద్వేషం లేకుండా, అందరిపట్ల సద్భావనతో వ్యవహరించేందుకు యత్నిస్తాను. ప్రభుత్వ విధానాలను ప్రతిపక్ష పార్టీలు న్యాయంగా, స్వేచ్ఛగా మరియు స్పష్టంగా విమర్శించడానికి అనుమతించకపోతే ప్రజాస్వామ్యం నిరంకుశత్వంగా దిగజారిపోయే అవకాశం ఉంది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. ' డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ తాను బోధించిన దానిని అక్షరాలా స్ఫూర్తితో ఆచరించారని ఉద్ఘాటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డిఎ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ 452 ఓట్లతో తదుపరి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఇండియా కూటమి అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డి 300 ఓట్లను సాధించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967